http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 6 మే 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## పాక్‌పై భారత్‌దే సంపూర్ణ ఆధిపత్యం

- యుద్ధంలో ఇండియాదే విజయం'
- ఆపరేషన్ సిందూర్‌పై స్పందించిన యుద్ధ విశ్లేషకుడు టామ్ కూపర్
- పాక్‌పై భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయించదని వెల్లడి
- ఇరాన్, అమెరికా మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించేంత స్థాయి పాక్‌కు లేదని వ్యాఖ్య

## జూన్ 2 లోపు
# కేబినెట్ విస్తరణ

- రాబోయే సవాళ్లను ఎదుర్కోవడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించేందుకు సన్నద్ధం
- విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం
- అందుతున్న సమాచారం ప్రకారం మంత్రివర్గంలో ముగ్గురు కొత్త వాళ్లకు చోటు దక్కే అవకాశం
- కొన్ని ప్రతిష్ఠాత్మక హామీల అమలులో వెనుకబడిన శాఖల బాధ్యతలను సమర్థులకు అప్పగించేలా భారీ మార్పులు



హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. పరిపాలనలో వేగం పెంచడం, రాబోయే సవాళ్లను ఎదుర్కోవడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించేందుకు సిద్ధమవుతున్నారు. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం కనిపిస్తోంది. అందుతున్న సమాచారం ప్రకారం మంత్రివర్గంలో ముగ్గురు కొత్త వాళ్లకు చోటు దక్కే అవకాశం కనిపిస్తోంది. ఇందులో ఖాళీగా ఉన్న ఒక స్థానంతో పాటు, పనితీరు సరిగా లేని ఇద్దరు మంత్రులను తప్పించి వారి స్థానాలను భర్తీ చేయాలని అధిష్ఠానం భావిస్తోంది. ముఖ్యంగా ప్రజలతో నేరుగా సంబంధం ఉండే కీలక శాఖల మంత్రుల పనితీరుపై ఇప్పటికే హైకమాండ్ - మిగతా3లో



## రైతును రాజు చేసే వరకు
# విశ్రమించబోం

- మూడు, నాలుగు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- హనుమకొండలో రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను ప్రారంభించిన మంత్రులు
- రైతులకు ఎకరానికి రూ.12 వేలతో పాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నాం
- ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై రైతన్నల ఆగ్రహం



## బంగాల్ పరిశీలకుడిగా
# అమిత్‌షా

- అసోంకు జేపీ నడ్డా
- బీజేపీ అధిష్ఠానం నిర్ణయం
- శాసనసభాపక్ష నేతల ఎన్నికపై బీజేపీ అధిష్ఠానం దృష్టి సారింపు
- అసోం పరిశీలకుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా
- సహపరిశీలకుడిగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ- బీజేపీ ప్రకటన



## టీఎంసీ ఓటమిపై సంబరాలా?

- కాంగ్రెస్ శ్రేణులకు రాహుల్ గాంధీ సీరియస్ వార్నింగ్
- బంగాల్, అసోంలో ప్రజాతీర్పును బీజేపీ చోరీ చేసింది
- ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ వేసిన ముందడుగు ఇది
- రాహుల్ గాంధీ ఘాటు వ్యాఖ్యలు

## గన్‌పాయింట్ దోపిడీపై సీఎం రేవంత్ రెడ్డి
# ఫుల్ ఫోకస్

- 2 కోట్ల ప్రాపర్టీ దొంగతనం 50 గంటలు గడిచినా జాడ లేదు!
- వెంటనే కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం
- దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కూడా హెచ్చరిక



హైదరాబాద్

కరీంనగర్‌లో జరిగిన సంచలన గన్‌పాయింట్ దోపిడీ కేసు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కరీంనగర్ జిల్లాలోని పీఎంజే జ్యువెలరీ షాపులో జరిగిన ఈ ఘటనలో రెండు కోట్ల ప్రాపర్టీ దొంగతనం జరగగా ,50 గంటలు గడిచినా నిందితుల ఆచూకీ లభించకపోవడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది.. ఈ కేసును అత్యంత సీరియస్‌గా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వెంటనే కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ - మిగతా3లో

## 7న విజయ్ ప్రమాణస్వీకారం?

- టీవీకే గెలుపు తర్వాత తొలిసారి ట్వీట్
- తమిళనాడు అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తా
- రాష్ట్ర ప్రయోజనాలే తొలి ప్రాధాన్యం
- మోదీ శుభాకాంక్షలకు ధన్యవాదాలు తెలియజేసిన విజయ్





## రాష్ట్రంలో ఆ 51 కులాల
# పేర్ల మార్పు

- బీసీ కమిషన్ సిఫార్సులకు ఆమోద ముద్ర
- కులస్థుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రభుత్వం నిర్ణయం
- కొన్ని కులాల పేర్లు సామాజికంగా చులకనగా, తిట్ల మాదిరిగా ఉండటం వల్ల అన్ని రంగాల్లో ప్రభావం
- పేర్లు మార్చి కులాలకు కొత్త గుర్తింపు

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం బీసీ కమిషన్ సిఫార్సుల వల్ల 51 కులాలను 'జాతులు, సంచార, అర్ధ సంచార కులాలు'గా గుర్తించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. బీసీఏలో 49, బీసీఈలో 2 కులాలకు డీఎన్‌టీ జారీ చేసేందుకు అంగీక రించింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సీడ్ పథకానికి అవసరమైన అర్హులను ఎంపిక చేసుకోవడానికి డీఎన్‌డీగా నోటిఫై చేసి - మిగతా3లో

## సీఎంఆర్ఎఫ్ అక్రమాలకు
# చెక్!

- తెలంగాణలో సీఎంఆర్ఎఫ్ నిబంధనలు కఠినతరం
- ఇకపై మంత్రుల సిఫార్సులు చెల్లవు
- సీఎంఆర్ఎఫ్ నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు నిర్ణయించిన ప్రభుత్వం
- లబ్ధిదారులకు మాత్రమే సహాయం అందేలా చర్యలు
- ప్రజాప్రతినిధి లాగిన్ ద్వారా జోక్యాలు, ఆలస్యాలు తగ్గించేలా అధికారుల ప్రయత్నాలు



హైదరాబాద్

ఆపదలో ఉన్న పేదలు, విపత్తు బాధితులకు తక్షణం ఆర్థిక సహాయం అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమైన మార్పులు చేసింది. నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకుని, పారదర్శకతను పెంపొందించడం, నిజమైన లబ్ధిదారులకు మాత్రమే సహాయం చేరేలా చూడటం లక్ష్యంగా నిబంధనలను కఠినతరం చేసినట్లు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కొత్త ఉత్తర్వుల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయి అధికారులు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే కసరత్తు ప్రారంభించారు. గతంలో సీఎంఆర్ఎఫ్‌లో - మిగతా3లో



## సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు

- మమత సంచలన కామెంట్స్
- మేం ఓడిపోలేదు- మా గెలుపును దొంగలించారు
- అధికారం లేకపోయినా పోరాటం చేస్తాం
- కేంద్రబలగాలు ఈసీతో కుమ్మక్కయ్యాయి
- ఇంత దారుణంగా నిర్వహించిన ఎన్నికలను ఎప్పుడూ చూడలేదు

# సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు

బంగాల్ ఎన్నికల నిర్వహణపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఘాటు విమర్శలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ప్రజా తీర్పు వల్ల ఓడిపోలేదని, కుట్రతో పరాజయం పాలైనట్లు పేర్కొన్నారు. అందుకే తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తేలేదని ఆమె తేల్చి చెప్పారు. బంగాల్ ఎన్నికల ఫలితాల తర్వాత తనకు సంఘీభావం తెలిపేందుకు కాంగ్రెస్? అధినేత్రి సోనియా, అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేశారని చెప్పారు. ఇకపై తాను ఇండియా కూటమిని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని వ్యాఖ్యానించారు. "బంగాల్ సీఎం పదవికి రాజీనామా చేయను. లోక్‌భవన్‌కు వెళ్లను. గవర్నర్‌కు రాజీనామా ఇవ్వను. ఎందుకంటే, లెక్కింపు ప్రక్రియలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయి. దాదాపు 100 స్థానాల్లో ప్రజా తీర్పును దోచుకున్నారు. పార్టీ మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా కౌంటింగ్?ను నెమ్మదింపజేశారు. ఇకపై అధికారం లేకపోయినా పోరాటం చేస్తాం. ఇంత దారుణంగా నిర్వహించిన ఎన్నికలను ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరించింది. కేంద్రం నియంత్రణలో ఈసీ పనిచేసింది."



**'బంగాల్‌లో బీజేపీతో కాకుండా ఈసీతో పోరాడాం'**

అయితే, ఈ ఎన్నికల్లో టీఎంసీ పోటీ బీజేపీకి వ్యతిరేకంగా కాదని, ఆ పార్టీ కోసం పనిచేసిన ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగానేనని మమత ఆరోపించారు. ఇకపై ఈసీపై ఎలా పోరాడాలో పార్టీలో చర్చించి, ముందుకెళ్తామని చెప్పారు. అదే సమయంలో అసెంబ్లీ ఎన్నికల్లో పౌరుల ప్రజాస్వామ్య హక్కులను, ఈవీఎంలను లూటీ చేయడానికి సీఈసీ విలన్‌గా మారారని మమత ఆరోపించారు. ఓటింగ్ పూర్తయిన తర్వాత కూడా ఈవీఎంలలో 80-90 శాతం ఛార్జింగ్ ఎలా ఉంటుంది? ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మట్నదటి రౌండ్ కౌంటింగ్ పూర్తయ్యాక బీజేపీకి 195-200 సీట్లు రాబోతున్నాయని ఎలా చెప్పారన్నారు. అదేవిధంగా, కౌంటింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న గందరగోళాన్ని కూడా మమత వివరించారు. ఐదు రౌండ్లు మిగిలి ఉండగా తాను 30,000 ఓట్ల ఆధిక్యంలో ఉన్నప్పుడు, బీజేపీ అభ్యర్థులు 200 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది, 200 మంది బయటి గూండాలతో ప్రాంగణంలోకి ప్రవేశించారని ఆమె పేర్కొన్నారు. వెంటనే బీజేపీ నాయకులు కౌంటింగ్ కేంద్రాల్లోకి వెళ్లి కౌంటింగ్ ఏజెంట్లను కొట్టడం ప్రారంభించారని ఆమె చెప్పారు. తాను కొన్ని నిమిషాలు కౌంటింగ్ కేంద్రంలో ఉన్నానని, ఆ సమయంలో కడుపు, వెనక భాగంలో కొట్టారని ఆరోపించారు. అంతేకాదు, తన పట్ల దురుసుగా ప్రవర్తించారన్నారు. అయితే, ఆ సమయంలో సీసీటీవీని ఆఫ్ చేశారని తెలిపారు. మరోవైపు, ఎన్నికల సమయంలో బంగాల్ పోలీసులు అచేతనంగా ఉండిపోయారని ఆమె వ్యాఖ్యానిం చారు. కేంద్రబలగాలు కూడా ఈసీతో కుమ్మక్కై కౌంటింగ్ కేంద్రాల్లో తమ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. మహిళనైన తనతోనే అనుచితంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఎన్నికల ఫలితాల అనంతరం, తమ పార్టీ కార్యాలయాలపైనా దాడులు చేస్తున్నారని మమత తెలిపారు. అయితే, హింసతో ప్రభావితమైన ప్రాంతాలను సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితిని అంచనా వేయడానికి 10 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తామని మమత పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 206 స్థానాలు గెలుచుకుని, రాష్ట్రంలో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసుకుంది. అంతేకాదు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుచుకున్న 77 స్థానాల సంఖ్యను ఆ పార్టీ అధిగమించింది. మరోవైపు, గత అసెంబ్లీ ఎన్నికల్లో 212 సీట్లు గెలుచుకుని ఘనవిజయం సాధించిన తృణమూల్ కాంగ్రెస్, ఈసారి 80 సీట్లతో వెనుకబడి రెండో స్థానానికి పరిమితమైంది.

# బంగాల్ పరిశీలకుడిగా అమిత్‌షా

బంగాల్, అసోం, పుదుచ్చేరిలో విజయం సాధించటంతో శాసనసభాపక్ష నేతల ఎన్నికపై బీజేపీ అధిష్ఠానం దృష్టిసారించింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బంగాల్?లో ఎన్నికల్లో హ్యాట్రిక్? సాధించిన బీజేపీ ఆ రాష్ట్రంలో కేంద్ర పరిశీలకులను నియమించింది. ఈ సందర్భంగా బంగాల్ పరిశీలకుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, సహపరిశీలకుడిగా ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంఝీని నియమించింది. బంగాల్ ముఖ్యమంత్రి అంశంపై పరిశీలకులు తొలుత ఎమ్మెల్యేలతో చర్చించనున్నారు. అనంతరం శాసనసభాపక్షనేతను ఎన్నుకోనున్నారు. అసోం పరిశీలకుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా, సహపరిశీలకుడిగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీని నియమిస్తూ బీజేపీ ప్రకటన విడుదల చేసింది. అసోంలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ చరిత్ర సృష్టించింది. దీంతో మరోసారి హిమంతబిశ్వశర్మ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే అవకాశం ఉంది. మరోవైపు, పుదుచ్చేరి పరిశీలకుడిగా కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయను నియమించింది. మరోవైపు, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ కనీవినీ ఎరుగని రీతిలో విజయ దుందుభి మోగించింది. దీంతో చాలా చోట్ల సంబరాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం బంగాల్? రాష్ట్ర సచివాలయం నబన్నాలో ప్రభుత్వ ఉద్యోగులు సంబరాలు చేసుకున్నారు. రాజకీయ మార్పు పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాషాయ జెండాలను ఊపుతూ నినాదాలు చేశారు. హౌరాలోని బహుళ అంతస్తుల భవనంలో 'జై శ్రీరామ్', 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు చేశారు. నబన్నా లోపల తాము ఇంతకు ముందు ఇలాంటి దృశ్యాలు చూడలేదని, ఉద్యోగుల బృందం అకస్మాత్తుగా నినాదాలు చేయడం ప్రారంభించారని ఓ అధికారి పేర్కొన్నారు. అయితే, పరిస్థితి ప్రశాంతంగా ఉందని ఆయన తెలిపారు. వారి నినాదాల వల్ల ఎలాంటి ఘర్షణ గానీ, పనిలో అంతరాయం గానీ కలగలేదని చెప్పారు. అయితే, అకస్మాత్తుగా వారు చేసిన ఆ నినాదాలు చాలా మందిని ఆశ్చర్యపరిచాయని అన్నారు.



**'గత 15 ఏళ్ల దుష్పరిపాలన నుంచి విముక్తి లభించింది'**

"ఈ రోజు మేం చాలా సంతోషంగా ఉన్నాం. మేం మార్పు కోసమే ఓటు వేశాం. చివరికి అది సాధ్యమైంది. ఈ రోజు మేం ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా మాట్లాడగలుగు తున్నాం. మొత్తానికి గత 15 ఏళ్ల దుష్పరిపాలన నుంచి విముక్తి లభించింది. మేం కష్టాలను ఎదుర్కొన్నప్పుడు కూడా మాట్లాడలేకపోయాం. ఈ రోజు ఆ భయాలు పూర్తిగా తొలగిపోయాయి" అని ఓ అధికారి పేర్కొన్నారు. మరోవైపు, బంగాల్?లో నూతనంగా కొలువుదీరే ప్రభుత్వంపై ఆ రాష్ట్ర ఉద్యోగులు ఆశలు పెట్టుకున్నారు. కొత్త ప్రభుత్వం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను, ముఖ్యంగా కరువు భత్యం (డీఏ)కు సంబంధించిన బకాయిలను పరిష్కరిస్తుందని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఎన్నికల ప్రచార సమయంలో, బంగాల్‌లో అధికారంలోకి వస్తే బీజేపీ 7వ వేతన సంఘాన్ని అమలు చేస్తుందని, 45 రోజుల్లోగా డీఏ బకాయిలను చెల్లిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. దీంతో ఉద్యోగుల ఆశలు చిగురించాయి. ఇదిలా ఉండగా, బంగాల్? అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు యావత్ భారతావని దృష్టిని ఆకర్షించాయి. సోమవారం కౌంటింగ్? రోజు బీజేపీ, టీఎంసీ మధ్య పోరు హోరాహోరీగా కొనసాగింది. చివరికి మమత కంచుకోటను బద్దలు చేస్తూ బీజేపీ భారీ విజయాన్ని సాధించింది. బంగాల్?లోని 293 స్థానాల్లో 207 స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. తృణమూల్? కాంగ్రెస్?(టీఎంసీ) 80 స్థానాలను సొంతం చేసుకుంది. దీంతో టీఎంసీ 15 ఏళ్ల నిరంతర పాలనకు బీజేపీ ఓ ముగింపు పలికింది.

### ఒకే కుటుంబం- 3పార్టీల నుంచి ముగ్గురు పోటీ చేసి ఎమ్మెల్యేలుగా విజయం

# లాటరీ కింగ్‌కు తగిలిన పొలిటికల్ లాటరీ!

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్‌కు పొలిటికల్ లాటరీ తగిలింది. ఆయన కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మూడు వేర్వేరు ప్రధాన రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసి గెలిచారు. శాంటియాగో మార్టిన్ భార్య లీమారోస్ మార్టిన్ తమిళనాడులోని లాల్‌గుడి స్థానం నుంచి అన్నాడీఎంకే తరఫున పోటీ చేసి విజయఢంకా మోగించారు. ఇక శాంటియాగో మార్టిన్ కుమారుడు జోస్ ఛార్లెస్ మార్టిన్ పుదుచ్చేరిలోని కామరాజ్ నగర్ స్థానంలో సొంత పార్టీ లత్చీయ జననాయగ కచ్చి (ఎల్‌జేకే) తరఫున నెగ్గారు. మరోవైపు శాంటియాగో మార్టిన్ అల్లుడు ఆధవ్ అర్జున తమిళనాడులోని హీరో విజయ్‌కు చెందిన టీవీకే తరఫున విక్కి విక్కం స్థానంలో గెలుపొందారు. పార్టీ ఏదైనా సరే గెలుపు మాత్రం లాటరీ కింగ్ కుటుంబానికే లభించింది. గతంలో ఎన్నికల బాండ్ల ద్వారా ప్రధాన రాజకీయపార్టీలకు భారీ విరాళాలిచ్చిన శాంటియాగో మార్టిన్, ఇప్పుడు నేరుగా తన కుటుంబీకుల ద్వారా రాజకీయాల్లో చక్రం తిప్పేందుకు రెడీ అయ్యారు.



**జోస్ ఛార్లెస్ మార్టిన్ : సొంత పార్టీతో విజయఢంకా**

శాంటియాగో మార్టిన్ కుమారుడు జోస్ ఛార్లెస్ మార్టిన్ గురించే మనం తొలుత చెప్పుకోవాలి. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఈయన ఆస్తుల విలువ రూ.600 కోట్లకు పైమాటే. లాటరీ వ్యాపారం చేసే మార్టిన్ గ్రూపునకు మేనేజింగ్ డైరెక్టర్‌గా జోస్ ఛార్లెస్ వ్యవహరిస్తున్నారు. ఆయన 2015లో దిల్లీలో అప్పటి బీజేపీ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ సమక్షంలో అధికారికంగా పార్టీలో చేరారు. జోస్ ఛార్లెస్ మార్టిన్ బీజేపీలో సుమారు 9 సంవత్సరాల పాటు (2015 నుంచి 2024 వరకు) పనిచేశారు. పుదుచ్చేరిలోని బీజేపీ నాయకత్వంతో వచ్చిన విభేదాల కారణంగా 2024లో పార్టీకి దూరమయ్యారు. వాస్తవానికి ఈయన కుటుంబం తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందింది. అయితే తన రాజకీయాల కోసం పుదుచ్చేరిని జోస్ ఛార్లెస్ ఎంచుకున్నారు. ఈనేపథ్యంలో ఈసారి పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయన 2025 డిసెంబరులోనే లత్చీయ జననాయగ కచ్చి (ఎల్‌జేకే) పార్టీని ఏర్పాటు చేశారు. ఆ వెంటనే బీజేపీ, ఏఐఎన్ఆర్సీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిలో జోస్ ఛార్లెస్ చేరారు. దీంతో ఆయనకు కీలకమైన కామరాజ్ నగర్ అసెంబ్లీ సీటును కేటాయించారు. ఈయన తన సమీప ప్రత్యర్థులైన కాంగ్రెస్ అభ్యర్థి పీకే దేవదాస్, టీవీకే అభ్యర్థి సుమన్‌లపై 10,000కుపైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

**రాజకీయాలను ప్రభావితం చేసే ఆలోచనే లేదు : జోస్ ఛార్లెస్ మార్టిన్**

"నేను తమిళనాడు నుంచి పుదుచ్చేరికి పూర్తిగా షిఫ్ట్ అయ్యాను. ఇక నన్ను బయటి వ్యక్తి అనడం సరికాదు. పుదుచ్చేరిని సింగపూర్, హాంకాంగ్‌లా డెవలప్ చేయాలని నేను అనుకుంటున్నాను. ఇక్కడి ప్రజల జీవితాలను మార్చాలని భావిస్తున్నాను. పుదుచ్చేరి ప్రజలు నా మాటలను విశ్వసిస్తున్నారు. అంతే తప్ప తమిళనాడు, పుదుచ్చేరిలలో రాజకీయాలను ప్రభావితం చేయాలనే ఆలోచన మా కుటుంబానికి లేనే లేదు. కేవలం నాకు సీటు కేటాయింపులో జాప్యం చేసినందుకే బీజేపీని వీడాను. నేను బీజేపీని వీడినా, ఇంకా ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్‌ను, మేకిన్ ఇండియా ప్రోగ్రాంను ఆరాధిస్తూనే ఉన్నాను" అని ఇటీవలె ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జోస్ ఛార్లెస్ మార్టిన్ వ్యాఖ్యానించారు.

**లాల్‌గుడిలో లీమారోస్ మార్టిన్ గెలుపు**

లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ భార్య లీమారోస్ మార్టిన్ తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లా లాల్‌గుడి స్థానంలో అన్నా డీఎంకే తరఫున గెలిచారు. సమీప ప్రత్యర్థి టీవీకేకు చెందిన కృపా కృష్ణన్‌పై 2,739 ఓట్ల తేడాతో ఆమె నెగ్గారు. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం లీమారోస్ ఆస్తుల విలువ రూ.1,049 కోట్లు. లాల్‌గుడి స్థానంలో అన్నా డీఎంకే గెలవడం గత 2 దశాబ్దాల తర్వాత ఇదే తొలిసారి. గతంలో ఈ సీటు డీఎంకే కంచుకోటగా ఉండేది. 2006, 2011, 2016, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో లాల్‌గుడి సీటు డీఎంకేకే దక్కింది. ఈ ఎన్నికల్లో డీఎంకే అభ్యర్థి టి పరివల్లల్ 5,230 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

**రెండు నెలల క్రితమే అన్నాడీఎంకేలోకి**

లీమారోస్ మార్టిన్ తొలుత ఇండియా జననాయక కచ్చి పార్టీలో 14 సంవత్సరాల పాటు (2012 నుంచి 2026 వరకు) పనిచేశారు. ఆ పార్టీలో ఆమె డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, ఆ తర్వాత జాయింట్ జనరల్ సెక్రటరీగా కీలక బాధ్యతలను నిర్వర్తించారు. అయితే పార్టీ నాయకత్వం నుంచి సరైన గుర్తింపు లభించడం లేదని పేర్కొంటూ, 2026 ఫిబ్రవరి 10న ఆమె ఆ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన కొద్ది రోజులకే 2026 ఫిబ్రవరి 17న అన్నా డీఎంకేలో చేరారు. ప్రస్తుతం ఆమె ఆ పార్టీ మహిళా విభాగం జాయింట్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు.

**లాటరీ కింగ్ అల్లుడి విజయం**

లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ అల్లుడు ఆధవ్ అర్జున కూడా తమిళనాడులో విజయఢంకా మోగించారు. ఆయన విక్కివక్కం స్థానంలో హీరో విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ తరఫున పోటీ చేసి గెలిచారు. సమీప ప్రత్యర్థి డీఎంకేకు చెందిన కార్తీక్ మోహన్‌పై 17,302 ఓట్ల తేడాతో ఆధవ్ అర్జున విజయం సాధించారు. ఇక మూడో స్థానంలో నిలిచిన అన్నా డీఎంకే అభ్యర్థి విజయ కుమార్ కంటే 47,107 ఓట్లను ఎక్కువగా పొందారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో విక్కివక్కం స్థానంలో డీఎంకేనే గెలిచింది.

**టీవీకేలో నంబర్ 2 నేతగా గుర్తింపు**

శాంటియాగో మార్టిన్ కుమార్తె డైసీ మార్టిన్‌ను ఆధవ్ అర్జున పెళ్లి చేసుకున్నారు. ప్రస్తుతం హీరో విజయ్‌కు చెందిన టీవీకే పార్టీలో ప్రధాన కార్యదర్శిగా (ఎన్నికల ప్రచార నిర్వహణ విభాగం) ఆయన వ్యవహరిస్తున్నారు. అంటే విజయ్ తరఫున ఎన్నికల ప్రచార వ్యవహారాలన్నీ ఆధవ్ అర్జున పర్యవేక్షించారు. టీవీకేలో నంబర్ 2గా ఈయనకు పేరు వచ్చింది. దీన్నిబట్టి పార్టీ నిర్ణయాలను ప్రభావితం చేయగలిగే కీలక నేతగా వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతోంది. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఆధవ్ అర్జున ఆస్తుల విలువ రూ.534.90 కోట్లు.

## 7న విజయ్ ప్రమాణస్వీకారం?

తమిళనాడు అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని టీవీకే అధ్యక్షుడు విజయ్ తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలే తమ తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలకు విజయ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రజల శ్రేయస్సు, సంక్షేమమే తన ఏకైక లక్ష్యమని తెలిపారు. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి తమిళనాడు ప్రగతిపైనే దృష్టి సారిస్తామని ఆయన ఉద్ఘాటించారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్ర సహకారం కావాలని విజయ్ కోరారు. మరోవైపు, రాహుల్ శుభాకాంక్షలపై స్పందించిన విజయ్, తమిళనాడు అస్తిత్వం, సంస్కృతి పరిరక్షణకు అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా, గురువారం తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చెన్నై నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే, బుధవారం గవర్నర్‌ను కలవనున్నట్లు టీవీకే అధ్యక్షుడు విజయ్ తెలిపారు.

## 'పాక్‌పై భారత్‌దే సంపూర్ణ ఆధిపత్యం



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్, పీఓకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలే టార్గెట్‌గా భారత్ చేసిన దాడులపై ఆస్ట్రియన్ వైమానిక యుద్ధ విశ్లేషకుడు, చరిత్రకారుడు టామ్ కూపర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్‌పై భారత్ దాడులను స్పష్టమైన సైనిక విజయంగా అభివర్ణించారు. పాకిస్థాన్‌తో జరిగిన ఘర్షణల్లో భారత్‌కు ఉన్న నిర్ణయాత్మక ఆధిక్యాన్ని ఈ సందర్భంగా హైలైట్ చేశారు. భారత్ సైనికపరంగా పాక్‌ను మించిపోవడమే కాకుండా తన ప్రణాళికాబద్ధమైన, కచ్చితమైన ప్రతిస్పందన ద్వారా ఒక బలమైన వ్యూహాత్మక సందేశాన్ని కూడా దాయాది దేశానికి ఇచ్చిందని చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో టామ్ కూపర్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్‌లోని ప్రధాన ఉగ్రవాద శిబిరాలపై భారత్ అత్యంత విజయవంతమైన ప్రతీకార దాడులు నిర్వహించింది. అంతేకాకుండా భారత్ చేరుకోలేదని భావించిన అసాధ్యమైన లక్ష్యాలను కూడా ఛేదించింది. దీంతో పాక్ తీవ్రంగా నష్టపోయింది. అందుకే పాకిస్థాన్ రక్షణాత్మక ధోరణిలోకి వెళ్లిపోయింది. భారతదేశ కార్యాచరణ సామర్థ్యం దాని వ్యూహాత్మక విధానంలో ఒక ముఖ్యమైన మార్పును సూచిస్తుంది. పాకిస్థాన్‌లోని దేనిపైనైనా దాడి చేయగలమని, తమను ఆపలేరని పాక్‌కు భారత్ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. భారత్ చేపట్టిన దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలని పాక్ ప్రయత్నించింది. భారత వైమానిక, సైనిక స్థావరాలు, పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఉద్రిక్తతను పెంచడానికి ప్రయత్నించింది. భారత వైమానిక రక్షణ వ్యవస్థలు అనుకున్న విధంగానే కచ్చితంగా పనిచేశాయి. పాక్ నుంచి దూసుకొస్తున్న రాకెట్లు, క్షిపణులు, యూఏవీలు వంటి 95-98 శాతానికి పైగా క్షిపణులను అవి అడ్డుకుని ధ్వంసం చేశాయి. పాక్ ప్రతీకార చర్యలు దాదాపు పూర్తిగా విఫలమయ్యాయి" అని టామ్ కూపర్ పేర్కొన్నారు.

## టీఎంసీ ఓటమిపై సంబరాలా?




బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఓటమిపై కాంగ్రెస్ పార్టీలోని కొందరు సభ్యులు మురిసిపోతుండడంపై, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. అసోం, బంగాల్‌లలో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకు బీజేపీ వేసిన ఒక పెద్ద ముందడుగు అని పేర్కొన్నారు. ప్రజలు చిల్లర రాజకీయాలు పక్కన పెట్టి, దేశం కోసం బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పోరాడాలని ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. "కాంగ్రెస్‌లోని కొందరు, ఇతరులు కొందరు బంగాల్‌లో టీఎంసీ ఓటమిని చూసి సంబరపడిపోతున్నారు. వారు ఒక విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. అసోం, బంగాల్ ప్రజల తీర్పును దొంగిలించడం అనేది భారత ప్రజాస్వామ్యాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో బీజేపీ వేసిన ఒక పెద్ద ముందడుగు. స్వల్ప రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టండి. ఇది ఒక పార్టీకి లేదా మరొక పార్టీకి సంబంధించిన విషయం కాదు. ఇది భారతదేశానికి సంబంధించిన విషయం."

**మమతతో ఏకీభవిస్తున్నా!**

బంగాల్‌లో బీజేపీ 100 కంటే ఎక్కువ సీట్లను లూటీ చేసిందని ఆ రాష్ట్ర మాజీ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్ బీజేపీ కమిషన్‌గా మారిపోయిందని ఆరోపించారు. బంగాల్‌లో బీజేపీ సాధించిన విజయాన్ని అనైతికతం, చట్టవిరుద్ధం అని పేర్కొన్నారు. మమతా బెనర్జీ చేసిన ఈ వ్యాఖ్యలతో రాహుల్ గాంధీ పూర్తిగా ఏకీభవించారు. "ఎన్నికల కమిషన్ మద్దతులో బీజేపీ అసోం, బంగాల్ ఎన్నికలను చోరీ చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మేము మమతా బెనర్జీతో ఏకీభవిస్తున్నాం. బంగాల్‌లో 100 కంటే ఎక్కువ సీట్లు చోరీ అయ్యాయి" అని రాహుల్ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

**మమతా బెనర్జీ ఏమన్నారుంటే?**

"బీజేపీ 100 కంటే ఎక్కువ సీట్లను లూటీ చేసింది. ఎన్నికల కమిషన్ అనేదికి బీజేపీకి కొమ్ముకాసే కమిషన్‌గా మారింది. నేను సీఓకు, మనోజ్ అగర్వాల్?కు ఫిర్యాదు చేసినా వారు ఏమీ చేయడం లేదు. దీనిని మీరు విజయమని భావిస్తున్నారా? ఇది అనైతిక విజయం, ఇందులో నైతికత ఏమీ లేదు. కేంద్ర బలగాలు, ప్రధాని, కేంద్ర హోంమంత్రి అండతో ఎన్నికల కమిషన్ చేసినవన్నీ పూర్తిగా చట్టవిరుద్ధం. ఇది కేవలం లూటీ, లూటీ, లూటీ మాత్రమే. అయినా సరే మేము మళ్లీ పుంజుకుంటాం" అని మమతా బెనర్జీ అన్నారు. కాగా, 2025 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 206 స్థానాలను కైవసం చేసుకొని చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 77 స్థానాల్లో గెలుపొందిన ఆ పార్టీ, ఈసారి ఏకంగా బంగాల్?లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించడం విశేషం. మరోవైపు గత ఎన్నికల్లో 212 స్థానాల్లో ఘనవిజయం సాధించిన టీఎంసీ, ఈసారి కేవలం 80 స్థానాలకే పరిమితమై రెండు స్థానానికి పడిపోయింది. కాంగ్రెస్ పార్టీ కేవలం 2 సీట్లకే పరిమితమైంది. గతమెంతో ఘనకీర్తి కలిగిన లెఫ్ట్ ఫ్రంట్ కూడా కేవలం 2 స్థానాలతో సరిపెట్టుకుంది. మరో ఇద్దరు స్వతంత్రులు ఎమ్మెల్యేలుగా గెలిచారు. దీనితో బంగాల్?లో బీజేపీకి తిరుగులేని విజయం దక్కింది. ఈ గెలుపుపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. తమ పార్టీ వ్యవస్థాపకుడైన డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ కల ఇన్నేళ్లకు నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. బీజేపీ దృష్టిలో ఈ విజయం రాజకీయాలకు అతీతమైనదని, రాష్ట్రాన్ని సురక్షితంగా, సుభిక్షంగా ఉంచాలనే తమ వ్యవస్థాపకుడి ఆశయమని అన్నారు. అందుకే బంగాల్ ఉన్నతికి తమ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ అక్రమాలకు చెక్!

-మొదటిపేజీ తరువాయి

అనర్హులు, రాజకీయ ప్రాతిపదికపై సిఫార్సులు, చెక్కుల్లో తప్పులు వంటి సమస్యలు ఎక్కువగా వ్యక్తమయ్యాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వ్యవస్థాగత మార్పులు తీసుకొచ్చింది.

**చెక్కుల సవరణ పూర్తిగా ఆన్‌లైన్**

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల్లో పేరు, మొత్తం లేదా ఇతర వివరాల్లో తప్పులు దొర్లితే గతంలో మాన్యువల్ పద్ధతిలో సవరణ చేసేవారు. ఇకపై ఈ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ చేశారు.

నియోజకవర్గ చిరునామా ఉన్న అభ్యర్థులకు మాత్రమే

లబ్ధిదారులు తమ నియోజకవర్గ ప్రజాప్రతినిధి కార్యాలయాన్ని సంప్రదించాలి. అక్కడి సిబ్బంది ప్రజాప్రతినిధి లాగిన్ ద్వారా ఆన్‌లైన్‌లో రెవెన్యూ విభాగానికి దరఖాస్తు పంపిస్తారు. తర్వాత కొత్త చెక్కు నేరుగా ఆ ఎమ్మెల్యే కార్యాలయానికే వస్తుంది. ఈ మార్పు వల్ల మధ్యలో జోక్యాలు, ఆలస్యాలు తగ్గుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

సిఫార్సులకు కొత్త షరతు

ఇప్పటివరకు మంత్రులు, ఎమ్మెల్యేలు ఏ నియోజకవర్గం నుంచైనా సిఫార్సు చేసే అవకాశం ఉండేది. కొత్త ఉత్తర్వు ప్రకారం తమ నియోజకవర్గ పరిధిలో నివసించే వారి చిరునామా ఉన్న అభ్యర్థులకు మాత్రమే సిఫార్సు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లోనూ అభ్యర్థి చిరునామా ఆధారంగానే సిఫార్సు వ్యవస్థను మార్చారు. ఈ మార్పు వల్ల రాజకీయ ప్రయోజనాల కోసం అనర్హులు సహాయం పొందే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

వివరాలు పక్కాగా ఉండాలి.

దరఖాస్తుదారులు ఇచ్చే వివరాల్లో తప్పులు దొర్లితే ఆర్థిక సహాయం అందడంలో జాప్యం జరుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ముఖ్యంగా చరవాణి నంబరు, బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ నంబరు తప్పుగా ఇవ్వడం, వాస్తవ ధ్రువపత్రాలు అంటే ఆదాయ ధృవీకరణ, కుటుంబ సభ్యుల వివరాలు మొదలైనవి సకాలంలో సమర్పించకపోవడం వంటి తప్పుల వల్ల చెక్కులు ఆలస్యమవుతున్నాయని గుర్తించింది. అందువల్ల అన్ని వివరాలు సరిగ్గా, పూర్తిగా ఉండేలా జాగ్రత్త వహించాలని ప్రభుత్వం లబ్ధిదారులు, సిబ్బందికి సూచించింది. ఈ కొత్త నిబంధనలు సీఎంఆర్‌ఎఫ్ పథకాన్ని మరింత బలోపేతం చేసి, నిజంగా సహాయం అవసరమైన పేదలు, విపత్తు బాధితులకు త్వరగా, పారదర్శకంగా ఆర్థిక సహాయం అందించడానికి ఉపయోగపడతాయని అధికారులు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ మార్పుల అమలు కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

**రెండు రకాలుగా సాయం**

'సీఎంఆర్‌ఎఫ్' సాయాన్ని రెండు రకాలుగా ప్రభుత్వం ఇస్తోంది. నిమ్స్, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్, ఈఎన్‌టీ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగా చెల్లింపులు అవసరం లేకుండా ప్రభుత్వం లేఖను ఇస్తోంది. ఈ లేఖలో మంజూరు చేసిన నగదును చెల్లించకుండానే రోగి చికిత్స పొందవచ్చు. ఇలా గత రెండేళ్లలో 27,421 మందికి రూ.533.69 కోట్లను మంజూరు చేశారు. ఇక ఏదైనా ప్రభుత్వం లేదా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన రోగి బిల్లు మొత్తం చెల్లించిన తర్వాత అందులో కొంతభాగాన్ని తిరిగి ఇవ్వాలని ఈ నిధికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ రకంగా రీయింబర్స్‌మెంట్ కింద 3,48,952 మందికి రూ.1,152.10 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

**ఈ సీఎంఆర్ఆఫ్ ఫండ్ అప్లై చేయడానికి కావాలసిన పత్రాలు :**

ఆధార్ కార్డు, రేషన్ కార్డు

ఒరిజినల్ మెడికల్ బిల్లులు, హాస్పిటల్ డిశ్చార్జ్ సమ్మరీ, చికిత్స అంచనా పేపర్స్

లబ్ధిదారుని బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్.

మీ నియోజకవర్గ ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ సంతకం చేసిన సిఫార్సు లేఖ తప్పనిసరిగా ఉండాలి.

ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికేట్, ఫోటో, ఫోన్ నెంబర్

మీకు ఏదైనా సహాయం అవసరమైన, వివరాలు తెలుసుకోవాలన్నా కింది నెంబర్‌ను సంప్రదించవచ్చు : 040-23455662, 7995733002, ఈ-మెయిల్: cmrftg1@gmail.com.

# రైతును రాజు చేసే వరకు విశ్రమించబోం



సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాతి ప్రభుత్వం నడుస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. వారు(బీఆర్‌ఎస్) రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21 వేల కోట్లు చెల్లించామన్న ఆయన వరి వేసిన రైతులకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. హనుమకొండలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, తాము మాత్రం రైతును రాజు చేసే వరకు విశ్రమించబోమని పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి తెలిపారు. రైతులకు ఎకరానికి రూ.12 వేలతో పాటు వ్యవసాయ పరికరాలు ఇస్తూ, కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంటుకు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. మూడు, నాలుగు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని, ఆ బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులు తీసుకుంటారని తెలిపారు. "సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాతంగా పనిచేస్తున్న సంగతి మీకు తెలియంది కాదు. ఆనాటి ప్రభుత్వం ఏవైతే అరకొర పనులు చేస్తే వాటన్నింటిని కొనసాగిస్తునే ఉన్నాం. గత ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పదేళ్లు పడితే ఈ ప్రజాప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 25 లక్షల రైతన్నలకు రూ.21 వేల కోట్లు ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలల్లోనే మాఫీ చేశాం"

ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తూ ప్రభుత్వం రైతులను అరిగోసలు పెడుతుందని కేంద్ర హోంశాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా తూకాలు వేయడం లేదని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లా ఖాజీపూర్ వద్ద కొనుగోలు కేంద్రానికి వెళ్లిన బండి సంజయ్ రైతుల బాధలను అడిగి తెలుసుకున్నారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు వస్తే ఇప్పటివరకు 15 లక్షల మెట్రిక్ టన్నులే కొన్నారని తెలిపారు. తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కల్లాల్లో వడ్లు పోసి కళ్లల్లో ఒత్తులేసుకొని చూస్తున్న రైతుల గోడును పట్టించుకొని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

సిద్ధిపేట జిల్లాలో రైతుల ధర్నా : సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పెద్దచెప్యాల కూడలిలో ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ధర్నా చేశారు. కలెక్టర్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అటు రైతులు, ఇటు క్షేత్రస్థాయి అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. కింది స్థాయి నుంచి ఉన్నత పదవికి ఎదిగిన కలెక్టర్‌కు క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న అవస్థలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగకపోతే కర్షకులతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభాకర్? రెడ్డి హెచ్చరించారు. అధికారులకు సరైన దిశా నిర్దేశం చేయడంలో కలెక్టర్ పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. రైతన్నల కష్టార్జితానికి గిట్టుబాటు ధర లభించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# జూన్ 2 లోపు కేబినెట్ విస్తరణ

-మొదటిపేజీ తరువాయి

నివేదికలు తెప్పించుకుంది. కొన్ని ప్రతిష్ఠాత్మక హామీల అమలులో వెనుకబడిన శాఖల బాధ్యతలను సమర్థులకు అప్పగించేలా భారీ మార్పులు జరగనున్నాయి.కేబినెట్ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అంశం మరోసారి చర్చకు వచ్చింది. తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో హైకమాండ్ హామీ ఇచ్చిందని ఆయన పదేపదే చెప్తున్నారు. అయితే, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఇప్పటికే తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రులుగా ఉన్నారు. దీంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఈసారి కేబినెట్ లో చోటు దక్కుతుందా లేదా అనేది ఆసక్తి రేపుతోంది. అయితే కోమటిరెడ్డి సోదరుల్లో ఒకరికే అవకాశం అనే నిబంధనను అధిష్ఠానం తెరపైకి తెచ్చినట్లు సమాచారం. ఒకవేళ రాజగోపాల్‌రెడ్డికి చోటు కల్పించాల్సి వస్తే, వెంకట్‌రెడ్డిని కేబినెట్ నుంచి తప్పించే అవకాశం ఉంది. పైగా సీఎం రేవంత్ రెడ్డితో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి గ్యాప్ వచ్చినట్లు సమాచారం.మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు ఉండబోతున్నాయని తెలియగానే పలువురు సీనియర్లు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్టీ కోటాలో మహబూబాబాద్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, బాలూ నాయక్ మధ్య పోటీ నెలకొంది. బీసీ కోటాలో మున్నూరు కాపు వర్గం నుండి ఆది శ్రీనివాస్ పేరు వినిపిస్తోంది. ఇక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ కూడా మంత్రివర్గంలో చోటుకోసం ప్రయత్నిస్తున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సైతం కేబినెట్ లోకి వెళ్లాలని ఆశిస్తున్నట్టు సమాచారం.కేవలం కేబినెట్ మాత్రమే కాకుండా, టీపీసీసీలో ఖాళీగా ఉన్న కార్యనిర్వాహక అధ్యక్షుల నియామకంపై కూడా కసరత్తు జరుగుతోంది. ఎస్సీ మాదిగ వర్గం నుంచి సంపత్ కుమార్, ఎస్టీ లంబాడ వర్గం నుంచి బలరాం నాయక్ లేదా బెల్లయ్య నాయక్ ను కార్యవర్గంలోకి తీసుకునే అవకాశం ఉంది. రెడ్డి సామాజిక వర్గం నుంచి నాయిని రాజేందర్ రెడ్డి లేదా చామల కిరణ్ కుమార్ రెడ్డికి చోటు దక్కవచ్చు. మైనార్టీల నుంచి అజ్మతుల్లా, ఫహీమ్ ఖురేషీ స్థానం ఆశిస్తున్నారు. వీళ్లతో పాటు ప్రచార కమిటీ ఛైర్మన్‌గా మధుయాష్కీని కొనసాగించాలా లేదా అన్నది, కోశాధికారిగా రోహిన్ రెడ్డి నియామకం వంటి అంశాలపై త్వరలోనే స్పష్టత రానుంది.మొత్తానికి జూన్ 2 లోపు జరగబోయే ఈ మార్పులు అటు ప్రభుత్వంలోనూ, ఇటు పార్టీలోనూ కొత్త జోష్ నింపుతాయా లేక అసంతృప్తులకు దారితీస్తాయా అన్నది వేచి చూడాలి.

# మోడీ సభ నుంచి ఆపరేషన్ తెలంగాణ



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారు కావడంతో రాష్ట్ర బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ తొలిసారి తెలంగాణ గడ్డపై అడుగుపెడుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. మే 10న హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ పర్యటన కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, రాబోయే ఎన్నికలకు శంఖారావంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.మే 10న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు బీజేపీ సర్వసన్నద్ధమవుతోంది. ఈ సభకు 'జానగ్రహ సభ' అని పేరు పెట్టింది. గత ఎన్నికల్లో సాధించిన విజయాలు, ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవాలనే లక్ష్యంతో ఈ పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ సభ ద్వారా రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ పార్టీలపై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున జన సమీకరణ చేసి, కేడర్‌లో నూతన ఉత్తేజాన్ని నింపాలని హైకమాండ్ భావిస్తోంది. రాజకీయ సభతో పాటు, హైదరాబాద్ పరిధిలో దాదాపు రూ.7,700 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మౌలిక సదుపాయాలు, రవాణా, ఇతర ప్రజాహిత కార్యక్రమాలకు సంబంధించిన ఈ భారీ కేటాయింపుల ద్వారా తెలంగాణ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది.ఈ ఏడాది జరగనున్న జీహెచ్ఎంసీ మేయర్ ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ తన అడుగులు వేస్తోంది. గత ఎన్నికల్లో అనూహ్య రీతిలో పుంజుకున్న బీజేపీ, కాంగ్రెస్‌ను మూడో స్థానానికి పరిమితం చేసి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. ఈసారి ఎలాగైనా మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. మే 4న విడుదలయ్యే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని ఆ పార్టీ నమ్మకంగా ఉంది. ఆ గెలుపు ఉత్సాహంతో తెలంగాణలో 'ఆపరేషన్ తెలంగాణ' ను ప్రారంభించి, దక్షిణాదిలో తన పట్టును మరింత బిగించాలని చూస్తోంది. కర్ణాటక తర్వాత దక్షిణాదిలో తెలంగాణనే తమకు అనుకూల మైన రాష్ట్రమని బీజేపీ మొదటి నుంచీ చెబుతోంది. అయితే, రాష్ట్ర పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలు కొంతకాలంగా ఇబ్బందికరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర నాయకత్వం నేరుగా రంగంలోకి దిగింది. వర్గపోరుకు చెక్ పెట్టి, పార్టీని బలోపేతం చేసేందుకు హైకమాండ్ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. ప్రధాని మోదీ పర్యటన ద్వారా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసి, కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునివ్వ నున్నారు. మొత్తానికి మే 10న జరిగే ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు నాంది పలుకు తుందా? 'జానగ్రహ సభ' ద్వారా బీజేపీ తన సత్తా చాటుతుం దా? అనేది ఇప్పుడు అత్యంత ఆసక్తికరంగా మారింది. ఒకవైపు అభివృద్ధి పనులు, మరోవైపు రాజకీయ ఎత్తుగడలతో తెలంగాణను కైవసం చేసుకునేందుకు కమలనాథులు వేస్తున్న స్కెచ్ ఏ మేరకు పారుతుందో వేచి చూడాలి.

## రాష్ట్రంలో ఆ 51 కులాల పేర్ల మార్పు

-మొదటిపేజీ తరువాయి

ధ్రువపత్రాలు జారీ చేయాలని డీఎన్‌టీ బోర్డు ఇప్పటికే సూచించింది. దీనిపై 51 కులాలను సంచార జాతులుగా గుర్తిస్తూ బీసీ కమిషన్ సమగ్ర అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫార్సులు చేసింది. దీనిని ఆర్డీవోల ఆధ్వర్యంలో జారీ చేయాలని సూచించింది. బీసీ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ విచారణలు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహించి విస్తృతంగా చర్చించింది. జనవరి 2025లో 8 కులాల పేర్ల మార్పు, పర్యాయపదాలు చేర్చడంపై నోటిఫికేషన్ జారీ చేసి అభ్యంతరాలు కోరింది. వచ్చిన సూచనలు, అభ్యంతరాల ఆధారంగా తుది సిఫార్సులు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించింది.

**పిలవడానికి ఇబ్బందికరంగా ఉన్న కులాల పేర్లు మార్పు**

కొన్ని కులాల పేర్లను మార్చాలంటూ కుల సంఘాలు చేస్తున్న విజ్ఞప్తిపై బీసీ కమిషన్ స్పందించింది. ఈ విషయంపై క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించింది. చివరకు చేసిన సిఫార్సులను మంత్రి మండలి ఆమోదించింది. రాష్ట్రంలో కొన్ని కులాల పేర్లు పిలవడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. ఆయా కులాలను పిలిచినప్పుడు వారిని తిట్టినట్టుగా ఉంది. దీంతో ఆ కులస్థుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రభుత్వం వాటి పేర్లను మార్చాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల కొన్ని కులాల పేర్లను తొలగించి, నూతన పేర్లను పెట్టారు.

**తరాలపై ప్రతికూల ప్రభావం**

ఏళ్లుగా కొన్ని కులాల పేర్లు సామాజికంగా చులకనగా, తిట్లుగా మారాయి. ఇది విద్య, ఉపాధి, వివాహాలు, సామాజిక గౌరవం వంటి అన్ని రంగాల్లో ప్రభావం చూపుతోందని సంఘాలు ఫిర్యాదు చేశాయి. పేర్లు మార్చడం ద్వారా ఆయా సమాజాలకు కొత్త గుర్తింపు, గౌరవం లభించి తర్వాతి తరాలపై ప్రతికూల ప్రభావం తగ్గుతుందని కమిషన్ అభిప్రాయపడింది. దీంతో కులాల పేర్లను మార్చడానికి సిద్ధమైంది.

**కులాల పేర్లలో మార్పులు**

కులం పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆ పేరును తొలగించారు. దొమ్మర కులం పేరును తొలగించి గడవంశీయగా (గ్రూప్-ఏగా నంబరు 7) మార్చింది. పిచ్చకుంట్ల పదాన్ని తీసివేసి వంశరాజ్‌గా (బీసీఏ, నంబరు 18) పేర్కొంది. బీసీడీలోని నంబరు 29 కింద శుద్రకులం పేరును తొలగించారు. ఆ కులం స్థానంలో తమ్మాలి మార్చారు. బుడుబుక్కల కులానికి బీసీఏలో నంబర్? 4గా ఉంది. దీనికి శివక్షత్రియ పేరును పర్యాయపదంగా చేర్చారు. బీసీఏలో నంబర్ 5లో ఉన్న వన్నార్ పేరును తొలగించారు. ఆ పేరుకు బదులు ధోబీ పేరును పర్యాయపదంగా చేర్చారు. దీంట్లో చాకలి, ధోబీ, రజక పేర్లు కూడా ఉంటాయి. మేర, చిప్పొళ్లు కులాలకు పర్యాయపదంగా బీసీడీలో నంబర్? 5 కింద 'మేరు'ను చేర్చింది. బీసీఏలో నంబరు 23 ద్వారా వీరభద్రీయ పేరును పర్యాయపదంగా పేర్కొంది. దీని కింద వీరముష్ఠి, వీరభద్రీయ, నెట్టికోటల ఉంటాయి. ఈ పేర్లతో ధ్రువపత్రాలు కూడా జారీ అవుతాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనకరంగా మారనుంది. దీనివల్ల సమాజంలో ఆ కులాల ప్రజల గౌరవ, మర్యాదలకు ఇక నుంచి ఎలాంటి అభద్రతా, తిట్లు, ఇబ్బందులు ఉండవు. అన్ని కులాలతో సమానంగా వారికి కూడా అన్ని రకాల సదుపాయాలు లభించనున్నాయి.

## గన్‌పాయింట్ దోపిడీపై సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కూడా హెచ్చరించినట్లు తెలుస్తోంది."నందుర్బార్" క్లూ తో కొత్త మలుపు.ఘటనా స్థలంలో దుండగులు వదిలేసిన బ్యాగుపై "ఐలవ్ నందుర్బార్" అని రాసి ఉండటం కేసులో కీలక క్లూగా మారింది. దీంతో మహారాష్ట్రలోని నందుర్బార్ ప్రాంతంతో సంబంధం ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కోణంలో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది.16 బృందాలుగా గాలింపు రాష్ట్ర సరిహద్దులు దాటి అన్వేషణ:నిందితులను పట్టుకునేందుకు పోలీసులు 16 బృందాలుగా విభజించి, దాదాపు 100 మంది సిబ్బందితో రాత్రింబవళ్లు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. రాష్ట్ర సరిహద్దులు దాటి కూడా అన్వేషణ విస్తరించారు. సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా రికార్డుల విశ్లేషణ ద్వారా నిందితుల కదలికలను ట్రాక్ చేసే ప్రయత్నాలు వేగవంతమయ్యాయి.ప్రజల్లో భయాందోళన వ్యాపారుల ఆందోళన?నగరంలో తుపాకులతో దోపిడీ జరగడం స్థానిక ప్రజల్లో భయాందోళనలకు దారి తీసింది. ముఖ్యంగా వ్యాపార వర్గాలు భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇదే సమయంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి.ఈ కేసు త్వరగా ఛేదించడమే ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారింది.

**బిహార్‌కు చెందిన వారిగా గుర్తింపు**

పోలీసుల విచారణలో మొత్తం ఐదుగురు ముఠా సభ్యులు బిహార్‌కు చెందిన వారిగా గుర్తించారు. అయితే పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో అందులో ఒకరు కావాలనే తెలుగులో మాట్లాడారని గుర్తించారు. ముఠా సభ్యుల్లో ఇద్దరు పాత నేరస్తులుగా వారి ఆనవాళ్లను చూసి నిర్ధారించారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల్లోని పోలీసుల బలగాల నుంచి వచ్చిన సమాచారం ద్వారా ఇద్దరి గురించి సంబంధించి పక్కా ఆధారాలు లభించాయి. మిగిలిన ముగ్గురి సభ్యుల పేర్లను పోలీసులు గుర్తించినా కూడా ఆ వివరాలను గోప్యంగా ఉంచుతున్నారు. నిందితులకు సంబంధించిన మరింత సమాచారాన్ని సేకరించేందుకు పోలీసు బృందాలు బిహార్?కు వెళ్లాయి. దొంగలు ఇంకా తమ స్వస్థలాలకు చేరుకోలేదని తేలింది. వారు మార్గమధ్యలో ఎక్కడైనా ఆగి ఉన్నారా? లేక మరో ప్రాంతానికి వెళ్లారా? అనే విషయాన్ని నిర్ధారించడంపై పోలీసులు ప్రస్తుతం దృష్టిసారించారు.

**అనుమానితుల ఫోన్ నంబర్లపై విచారణ**

టవర్ సర్కిల్‌లోని ఓ బ్యాగుల దుకాణంలో పోలీసులు విచారణ చేపట్టినట్లు స్థానికంగా చర్చ జరిగింది. మొత్తం 16 బృందాల పోలీసులు మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాలకు వెళ్లి ముఠా గురించి ఆరా తీశాయి. ఇందులో వీరు బిహార్?కు చెందిన వారని నిర్ధారించుకున్నారు. ప్రస్తుతం చోరీ జరిగిన ప్రదేశంలోని టవర్? పరిధిలోని పలువురు అనుమానితుల ఫోన్? నంబర్ల జాబితాను రూపొందించి విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఉదయం 11 గంటల సమయంలో కరీంనగర్?లోని పీఎంజే జువెల్లరీ షాపులోకి వినియోగదారులుగా వచ్చిన ఐదుగురు దుండగులు లోపలికి వెళ్లి నగలు చూపించమని అడగగా సిబ్బంది ఆభరణాలు చూపించారు. అనంతరం దుండగులు సిబ్బందిని గన్?తో బెదిరించారు. ఆ తర్వాత వారిని కట్టేసి కాల్పులు జరిపి, చూపించిన నగలను కాజేశారు. ఈ క్రమంలో కాల్పుల్లో ముగ్గురు సిబ్బంది గాయపడగా, వారిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న సీపీ గౌస్? ఆలం విచారణ జరుపుతున్నారు. ఆ దుకాణ సమీపంలోని డ్రైనేజీలో కత్తెర, ప్లాస్టర్?, తుపాకీ మ్యాగ్జిన్? గుర్తించారు. ఘటనా స్థలిలో బుల్లెట్లను స్వాధీనం చేసుకుని సీసీ ఫుటేజీ ఆధారంగా దుండగుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

## నల్లాల దగ్గర అర్ధరాత్రి నిరీక్షణలు

**హైదరాబాద్ :** భానుడి భగభగలకు నగరం విలవిలలాడుతోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు తోడు తాగునీటి కొరత తోడవడంతో సామాన్యుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. నగరానికి నీటిని అందించే ప్రధాన జలాశయాల్లో నిల్వలు వేగంగా పడిపోతుండటమే ఈ దుస్థితికి ప్రధాన కారణం.నగర దాహార్తిని తీర్చే నాగార్జునసాగర్, ఎల్లంపల్లి వంటి జలాశయాల్లో నీటి నిల్వలు ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి. నాగార్జునసాగర్‌లో పూర్తి స్థాయి సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 160 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఎల్లంపల్లిలో ఇక్కడ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. 20 టీఎంసీల సామర్థ్యానికి గాను నిల్వలు 9 టీఎంసీలకు పడిపోయాయి. మే నెలలో ఈ మట్టాలు మరిన్ని కనిష్ఠ స్థాయికి పడిపోయే ప్రమాదం ఉండటంతో జలమండలి అత్యవసర పంపింగ్ చర్యలకు సిద్ధమవుతోంది.సాధారణంగా రోజు విడిచి రోజు రావాల్సిన నీరు, ఇప్పుడు మూడు నాలుగు రోజులకోసారి సరఫరా అవుతోందని పలు ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. సరఫరా అయ్యే కొద్ది సమయం కూడా నీటి ఒత్తిడి (ప్రెషర్) తక్కువగా ఉండటంతో బిందెలు నిండటానికి గంటల కొద్దీ వేచి చూడాల్సి వస్తోంది. సీతాఫల్‌మండి, డీబీఆర్ లేన్ వంటి ప్రాంతాల్లో ప్రజలు నిద్ర మానుకొని అర్ధరాత్రి వేళ నీటి కోసం వీధుల్లో ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకవైపు నీటి కొరత వేధిస్తుంటే, మరోవైపు పాతబస్తీ, ఖైరతాబాద్, అమీర్‌పేట వంటి ప్రాంతాల్లో పైపులైన్ల లీకేజీల కారణంగా మురుగు నీరు కలిసి వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సంపాదకీయం

# మారుతున్న రాజకీయ ముఖచిత్రం

ఐదు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే దేశమంతా ప్రధానంగా పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయా? అని ఆసక్తి చూపించింది . తీరా ఫలితాలు వచ్చాక తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తాయి. ప్రచారంలో ఊగిపోవడాలు లేవు, గర్జనలూ లేవు. ఎన్నికల ముందు కుటుంబ వివాదాలను రాజకీయం చేసినా తమిళ నటుడు విజయ్ అవేమీ పట్టించుకోకుండా తనకు అవకాశమిస్తే ఏంచేస్తానో బలంగా చెప్పి ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలను గమనిస్తే కాంగ్రెస్ పార్టీకి, వామపక్షాలకు కాలం చెల్లిందని స్పష్టమైంది. కేరళలో వామపక్ష కూటమి ఓటమితో దేశ రాజకీయాల్లో వామపక్ష శకం ముగిసినట్టు అయింది. అక్కడో సీటు ఇక్కడో సీటు గెలిచినా వామపక్షాల శకం ముగిసినట్టే. జ్యోతిబసు కాలంలో ప్రధానమంత్రి పదవి చేపట్టే స్థాయికి చేరుకున్న వామపక్షాలు ఇప్పుడు దేశంలో ఒక్క రాష్ట్రంలో కూడా అధికారంలో లేవు. వచ్చే అవకాశాలూ లేవు. కాలం మారిందని గ్రహించలేక వామపక్షాలు కాలగర్భంలో కలిసిపోతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో దశాబ్దాల తరబడి పాతుకుపోయిన కమ్యూనిస్టుల ను తృణమూల్ కాంగ్రెస్ మట్టికరిపిస్తే..ఈ పార్టీ మూడుసార్లు అధికారంలో ఉండటం వల్ల సహజంగా ఏర్పడే వ్యతిరేకతతో పాటు బీజేపీ హిందుత్వ ప్రభావం ఎన్నికల్లో చూపించింది. బెంగాల్‌లో పార్టీ క్లబ్‌లు ఉంటాయి. ఇల్లు కట్టాలన్నా, ఇంట్లో భార్యాభర్తల 'పంచాయితీ' అయినా ఈ క్లబ్‌లు జోక్యం చేసుకుంటాయి. స్థానికంగా వీరే ప్ర భుతం. కమ్యూనిస్టులు పోయి తృణమూల్ కాంగ్రెస్ వచ్చాక క్లబ్ మీద జెం డా మారింది తప్ప..మనుషులు, వారి దౌర్జన్యాల్లో మార్పు లేదని అక్కడి రాజకీయాల గురించి తెలిసినవారి మాట. తమిళనాడు, బెంగాల్, అస్సాం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోయింది. కేరళలో కాంగ్రెస్ ఎనిమిది పార్టీల కూటమితో పోటీ చేసి విజయాన్ని దక్కించుకున్నది. ఇదేమీ కాంగ్రెస్ సొంత విజయం కాదు. వామపక్షాల దారిలో కాంగ్రెస్ సైతం కనుమరుగు కాబోతున్న పార్టీ అని ఐదు రాష్ట్రాల ఫలితాలు చాటిచెప్పాయి. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్.. ఇప్పుడు దేశంలో కాంగ్రెస్‌కు మిగిలినవి మూడు రాష్ట్రాలే. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ మూ డు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం వదులుకునే అవకాశాలే ఎక్కువ. తెలంగాణ, కర్ణాటకల్లో అధికారాన్ని కోల్పోవటానికి ఎంతో దూరం లేదు. తమిళనాడులో దాదాపు ప్రతి నటుడు రాజకీయ పార్టీ ఏర్పాటు చేశారు. వారిలో అంత చిత్తశుద్ధి లేదు. సినీ దేవుడిగా పూజలందుకునే రజనీకాంత్ సైతం రాజకీయ పార్టీ నడుపలేక చేతులెత్తేశారు. సినిమా గ్లామర్‌ను క్యాష్ చేసుకోవాలనే అత్యాశ తప్ప ప్రజలకు ఏదో చేయాలని కాదు. తెలుగులో చిరంజీవి ఎలాగో.. తమిళనాడులో విజయ్‌కాంత్ అలా చిత్తశుద్ధి లేక పార్టీ పెట్టి సోదిలోకి లేకుండా పో యారు. రజనీకాంత్, కమల్‌హాసన్ లాంటి వారు సీరియస్ రాజకీయాలకు పనికిరారు. విజయ్ మాత్రం అలా కాకుండా ఎన్ని అడ్డంకులు ఎదురైనా జనంలో నిలిచారు. కేవలం సినిమా గ్లామర్ వల్లనే ఆయన విజయం సా ధించారంటే విజయ్ కన్నా ఎక్కువ సినిమా గ్లామర్ ఉన్న రజనీకాంత్, కమల్ హాసన్, విజయ్‌కాంత్ నిలువలేకపోయారు కదా? విజయ్ సొంతంగా పార్టీ ఏర్పాటు చేసి 50 ఏండ్ల వయసులో సినిమాలకు స్వస్తి పలికి పూర్తికాలం రాజకీయాల్లో ఉంటానని చేసిన ప్రకటనను ప్రజలు బలంగా నమ్మారు. 'నువ్వు లేకపోతే నేను' అని డీఎంకే, ఏఐఏడీఎంకే అధికారాన్ని చెరి ఐదేండ్లు పంచుకుంటూ వచ్చాయి. వారి గుత్తాధిపత్యానికి విజయ్ గండికొట్టారు. ఇప్పుడు విజయ్ ఎవరి మద్దతు తీసుకుంటే ఆ పార్టీ ముద్ర పడుతుంది. 'సచివాలయంలో లంకెబిందెలు ఉన్నాయనుకొని హామీలు ఇచ్చాం.. బిందెలు లేవు' అనే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తరహాలో విజయ్ తప్పించుకోలేరు. విజయ్ వయసు 52 ఏండ్లు. ఎన్టీఆర్, చిరంజీవిలా హీరోగా వయసు అయిపోయిన తరువాత ఆయన పార్టీ పెట్టలేదు. హీరోగా కనీసం ఇంకో దశాబ్దం అవకాశం ఉండగానే సినిమారంగాన్ని వదిలి ప్రజాసేవకు వస్తున్నట్టు ప్రకటించారు. తమిళనాడు ప్రజలు ఆయన నిర్ణయాన్ని విశ్వసించారు, అందుకే విజయం చేకూర్చారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఒకచోట విజయ్ నిర్వహించిన సభలో తొక్కిసలాట ఘటనతోపాటు భార్యతో విడాకులు, సినీనటి త్రిషతో అనుబంధాన్ని ప్రత్యర్థులు రాజకీయానికి వాడుకున్నా ప్రజలు మాత్రం వీటిని పట్టించుకోకుండా ప్రత్యామ్నాయం విజయ్ పార్టీనే అని నమ్మారు. సినిమా గ్లామర్, క్రైస్తవ సం ఘాల కృషి అని చెప్పటం ద్వారా విజయ్ విజయాన్ని చిన్నచూపు చూసినట్టవుతుంది. తమిళనాడు ఫలితాలు రాగానే ఆంధ్రప్రదేశ్‌లో పవన్ ప్రభావం అంటూ కొందరు జో స్యాలు చెప్పడం మొదలుపెట్టారు. తమిళం లో సూపర్ హిట్ అయిన విజయ్ సినిమాలు కొన్నింటిని తెలుగులో పవన్‌తో తీశారు. ఇద్దరి మధ్య అంతే పోలిక తప్ప మరే పోలిక లేదు. కొన్ని రోజులు చేగువేరా పేరు పవన్ జపించారు. తరువాత సనాతన ధర్మం అని ఊగిపోయారు. మాయావతిని ప్రధాని చేయటమే జీవిత ధ్యేయమని ఆమె కాళ్లు మొక్కా రు. ఆ తరువాత నరేంద్ర మోదీ జపం మొదలెట్టారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో సిని మా డైలాగులు తప్ప సీరియస్‌నెస్ లేదు. చం ద్రబాబును గెలిపించడానికి అభిమానులు, ఆయన సామాజికవర్గం ఓట్లు మళ్లించటం వరకు పవన్ రాజకీయం ఉపయోగపడింది.

# ఓటర్లు చాటుతున్నదేమిటి?



ప్రజలేమనుకుంటున్నారో పట్టకుండా స్వోత్కర్షలతో, ప్రచారార్భాటాలతో పొద్దుపుచ్చే అధికార పార్టీలకు ఓటర్లు గుణపాఠం నేర్పారు. సోమవారం ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది మొదలు బెంగాల్‌లో బీజేపీ అప్రహతిహతంగా దూసుకెళ్లి, డబుల్ సెంచరీ ఖాయం చేసుకుంది. ఆ పార్టీకి 208 రాగా, టీఎంసీ 79 దగ్గర ఆగిపోయింది. ఆ రాష్ట్రంలో మూడు దఫాలు విజయకేతనం ఎగరేసి అధికారంలో కొనసాగిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సొంత నియోజకవర్గం భవానీ పూర్‌లో గెలుపోటముల మధ్య ఊగిసలాడుతూ ఉత్కంఠ రేపారు. మెజారిటీ క్రమేపీ కోల్పోతూ చివరకు ఓడారు. అటు తమిళనాడులో వరసగా రెండుసార్లు అధికార పీఠం కైవసం చేసుకున్న డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా తమిళ హీరో విజయ్ కొత్తగా స్థాపించిన తమిళ వెట్రి కళగం(టీవీకే) ప్రభంజనం ముందు నిలబడ లేకపోయారు. బెంగాల్‌లో మమత మాదిరే ఓటమిపాలయ్యారు. ఆయన కుమారుడు, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి గెలుపు ఉన్నంతలో ఊరట. కేరళలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ కూటమిపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతి రేకతను కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ సొమ్ముచేసుకోగలిగింది. అస్సాం లో బీజేపీ, పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి విజేతలుగా నిలిచా యి. అయితే కర్ణాటక మినహా దక్షిణాదిలో మరే రాష్ట్రంలోనూ పాగావేయని బీజేపీని కేరళ, తమినాడు మళ్లీ నిరాశ పరిచా యని చెప్పాలి. తృణమూల్ పాలన అధ్వాన్నంగా ఉన్నదని సంకేతాలు వస్తూనే ఉన్నాయి. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా... అంతకుమించి అవినీతి, దౌర్జన్యం కట్టుదాటాయి. జనంనుంచి వసూలు చేసిన లంచాల సొమ్ము తక్షణమే వెనక్కి వ్వాలంటూ 2019లో మమత సొంత పార్టీ నేతలకు బహిరం గంగా అల్టిమేటం ఇవ్వటం పెను సంచలనం. ఆ పిలుపు ఫలించింది. జనం సైతం పార్టీలో అవినీతిపరులకూ, ఆమెకూ మధ్య విభజన రేఖ గీసుకున్నారు. కానీ ఆపై అవినీతిని ఆమె చూసీచూడనట్టు వదిలేశారు. దాని పర్యవసానమే ఈ ఫలితాలు. బెంగాల్‌లో ఎన్నికల సంఘం(ఈసీ) ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఓవరాక్షన్ చేయపోయినా కొంత అటూ ఇటూగా ఇవే ఫలితాలొచ్చేవి. జాబితాలకు కోతలు పెట్టడం లేదా కొత్త పేర్లు చేర్చడం అనే రెండు ప్రక్రియల్లోనూ తనది అసమర్థతే నని ఈసీ నిరూపించుకుంది. ఏదో యుద్ధం జరుగుతున్నదన్న స్థాయిలో రెండున్నర లక్షలమంది భద్రతా బలగాలను దించటంవల్లా, 91 లక్షలమంది ఓట్ల తొలగింపు వల్లా దేశానికి అప్రతిష్ఠ మిగిలింది. కేరళలో యూడీఎఫ్ 100కు పైగా స్థానాలు తన ఖాతాలో వేసుకుంది. 44 యేళ్ల తర్వాత అధికారంలోవున్న పార్టీ తొలిసారి వరసగా రెండుసార్లు గెలిచిన రికార్డు దక్కించుకుని గత ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. బహుశా పార్టీలో అసమ్మతి లేనట్టయితే, అవినీతి ఆరోపణలు రానట్టయితే ఈ రికార్డు కూడా బద్దలయ్యేది. కానీ రెబెల్స్ బెడదతో సీపీఎం ఆ అదృష్టాన్ని చేజార్చుకుంది. స్వతంత్రులుగా బరిలోకి దిగి యూడీఎఫ్ మద్దతుపొంది గెలిచిన ముగ్గురూ పార్టీ శ్రేణుల్లో అంతర్గతంగా ఉన్న అసంతృప్తికి అద్దంపట్టారు. రెబెల్స్ లేవనెత్తిన అంశాలు ప్రభుత్వ పని తీరును ప్రశ్నార్థకం చేశాయి. 1957లో దేశంలోనే తొలిసారి వామపక్ష ప్రభుత్వం ఆవిర్భ వించటానికి దోహద పడిన రాష్ట్రమే దానికి చరమగీతం పాడటం గమనార్హం. ప్రస్తుతం దేశంలో మరెక్కడా వామపక్షాలు అధికారంలో లేవు సరిగదా... అత్తెసరు స్థానాలతో అవి వెలవెలబోతు న్నాయి. వచ్చేసారైనా కేరళ మళ్లీ ఆదరిస్తుందా అన్నది ప్రశ్నార్థకం. అయితే ఎన్నికల్లో గెలుపు వేరు, పాలన వేరు. భావోద్వేగాల ఆసరా తోనో, ఆల్ ఫ్రీ వాగ్దానాలతోనో అధికారం దక్కించుకోవచ్చు. కానీ ప్రజల ఆకాంక్షలు తీర్చటం, సమర్థవంతమైన పాలన అందించటం ఆ గెలుపంత సులభం కాదు. ఈ సంగతిని కొత్తగా పార్టీ పెట్టి అధికారానికి చేరువలో ఉన్న విజయ్ అయినా, బెంగాల్‌లో బీజేపీ అయినా తెలుసుకోవాలి. స్థానికంగా మమతకు దీటైన నాయకులు లేకపోయినా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల వ్యూహం, వారి ప్రచార హోరు పనికొచ్చాయి. ఈ గెలుపు నిరంతరం కావాలంటే స్థానికంగా నాయకత్వం ఎదగాలి. ఇచ్చిన హామీలు తీర్చాలి. విద్వేషపూరిత వాతావరణం అంతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి.

# ఎల్ నినో సూపర్ ఎల్ నినోగా ఎందుకు మారుతోందా...

ఈసారి ప్రకృతి తన వికృత రూపాన్ని ప్రదర్శించబోతోంది. 2026లో దేశం నిప్పుల కొలిమిలా మారుతోంది. రాబోయే రోజుల్లో ఆహార కొరత సామాన్యుడిని వేధించబోతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సూపర్ ఎల్ నినో కేవలం వాతావరణ మార్పు మాత్రమే కాదని దేశ ఆర్థిక వ్యవస్థను, సామాన్యుడి జీవనాన్ని అతలాకుతలం చేయగల శక్తి ఉంది. ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో సంభవించే ఒక అసాధారణ వాతావరణ పరిస్థితి. సాధారణంగా పసిఫిక్ మహాసముద్రం తూర్పు, మధ్య భాగాలలో నీటి ఉష్ణోగ్రతలు పెరగడాన్ని ఎల్ నినో అని పిలుస్తారు. సాధారణం పరిస్థితుల్లో భూమధ్యరేఖ వెంబడి వీచే ట్రేడ్ విండ్స్ వేడి నీటిని ఆసియా వైపు నెట్టివేస్తాయి. కానీ ఎల్ నినో సమయంలో ఈ పవనాలు బలహీనపడతాయి. దీని వల్ల వేడి నీరు వెనక్కి అమెరికా తీరం వైపు వెళ్తుంది. ఈ మార్పుల వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ఫలితంగా ఒక చోట అతివృష్టి మరోచోట తీవ్రమైన కరవు ఏర్పడుతుంది. వాతావరణ నిపుణుల అంచనా ప్రకారం, 2026లో ఏర్పడబోయే ఎల్ నినో గత 140 ఏళ్లలో అత్యంత శక్తివంతమైనదిగా ఉండబోతోంది. యూర్‌కు చెందిన అధునాతన వాతావరణ నమూనాలు దీనిని మెగా ఎల్ నినో గా అభివర్ణిస్తున్నారు. సముద్ర మట్టం ఉష్ణోగ్రతలుగా సాధారణం కంటే చాలా ఎక్కువగా పెరగడం వల్ల దీని ప్రభావం కూడా అంతే తీవ్రంగా ఉండబోతోంది. ఇది 1877 నాటి భయంకరమైన కరవు పరిస్థితులను గుర్తుకు తెచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. భారత్ దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. దేశంలోని దాదాపు 51 శాతం వ్యవసాయ పనులు వర్షంపై ఆధారపడి ఉన్నాయి. సూపర్ ఎల్ నో ప్రభావంతో 2026లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉంది. వర్షాలు సరిగా లేకుంటే పంట దిగుబడి తగ్గి, రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటారు. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు సరికొత్త రికార్డులను సృష్టించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా తూర్పు, వాయవ్య, దక్షిణ భారత్‌లో సాధారణం కంటే ఎక్కువ వడగాల్పులు వీయవచ్చు. కేవలం పగటిపూట మాత్రమ కాదు, రాత్రి ఉష్ణోగ్రతలు కూడా అధికంగా ఉండటం వల్ల మానవ శరీరం చల్లబడే అవకాశం దొరకదు. ఇది ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. పంట ఉత్పత్తి తగ్గడం వల్ల ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్ని తాకవచ్చు. సాధారణ ఎల్ నినో సమయాల్లోనే ఆహార ధరలు 5 శాతం వరకు పెరుగుతాయి. సూపర్ ఎల్ నినో వస్తే మాత్రం ఈ పెరుగుదల మరింత ఎక్కువగా ఉండే ప్రమాదం ఉంది. ఇది సామాన్యుడిపై మోయలేని భారాన్ని మోపుతుంది. చెట్లు స్థానిక ఉష్ణోగ్రతను 12 డిగ్రీల వరకు తగ్గించ గలవు. కాబట్టి ఉన్న చెట్లను కాపాడుకోవడంతోపాటు కొత్త మొక్కలు నాటడం మంచిది. : ఎండ వేడికి ప్రజలు అబ్బా అంటున్నారు. ఉదయం 8 గంటల నుంచే భానుడి భగభగలు. బయటకు వెళితే చమటలు పట్టిస్తున్న వేడి సెగలు .ఇంట్లో ఉంటే ఉక్కపోత సెగలు. ఇదీ వేసవి పరిస్థితి. మధ్యాహ్నం తర్వాత పరిస్థితి మరింత దారుణం. బయటకు వెళితే క్షేమంగా తిరిగి వస్తామా అన్నట్లు ఉంది పరిస్థితి. కొందరు వేడి కారణంగా అనారోగ్యానికి గురవుతుండగా మరికొందరు వడదెబ్బతో ప్రాణాలు కోల్పోతున్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే డజన్ల కొద్దీ వడదెబ్బ మరణాలు సంభవించాయన్న వాస్తవం. ఈ సంక్షోభ తీవ్రతను స్పష్టం చేస్తోంది. ఏప్రిల్ నెలలోనే ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటిన నేపథ్యంలో మే నెలలో వడదెబ్బ ప్రభావం ఎంత తీవ్రంగా ఉంటుందోనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు రాకపోవడం ఉత్తమం. తగినంత నీరు తాగడం, ఓఆర్ఎస్ వాడటం ద్వారా డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చు. కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, అడవుల సంరక్షణ ద్వారా దీర్ఘకాలికంగా ఇటువంటి వాతావరణ మార్పులను అడ్డుకోవచ్చు. వేసవి వచ్చిన ప్రతిసారి కలవరపెట్టే అంశం వడదెబ్బ. వడదెబ్బ బారిన పడి ప్రతిసారి అనేక మంది ప్రాణాలు కోల్పోతూ ఉండగా తెలుగు రాష్ట్రాలు సహా దేశవ్యాప్తంగా ఈసారి కూడా మరణాలు నమోదయ్యాయి. తెలంగాణలో ఏప్రిల్ 25న ఒక్క రోజే ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ వేసవిలో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు సంభవించిన వడదెబ్బ మరణాల గురించి కచ్చితమైన సమాచారం లేకున్నా వివిధ రాష్ట్రాల్లో రోజూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిసింది. ఇందులో ఎక్కువగా పొలం పనులు చేసేవారు, పని మీద బయటకు వెళ్లిన వారే ఉంటున్నారు. ఏప్రిల్‌లో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల వరకు నమోదయ్యాయి. మే మాసంలో ఎండలు మరింత విరుచుకపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో మరో నెల రోజుల్లో వడదెబ్బ మరణాలు పెరగవచ్చనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

# యూఏఈ నిర్ణయం వరమా, భారమా?

ఒపెక్ అనేది చమురు ఎగుమతి చేసే దేశాల సమాఖ్య మాత్రమే కాదు; అది ప్రపంచ చమురు ధరలను ప్రభావితం చేసే కీలక వ్యవస్థ. 1960లో స్థాపించిన ఈ సమాఖ్యలో కాలక్రమేణా సభ్యత్వ మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, కువైట్, యూఏఈ, అల్జీరియా, లిబియా, నైజీరియా, కాంగో, గబన్, ఈక్వెటోరియల్ గినియా, వెనెజువెలా -- మొత్తం 12 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. 1967లో చేరిన యూఏఈ ఆరు దశాబ్దాలపాటు క్రియాశీలక పాత్ర పోషించిన తర్వాత నిష్క్రమణ దిశగా సాగటం, అంతర్జాతీయ చమురు వ్యవస్థలో ఒక నిర్మాణాత్మక మార్పునకు సంకేతం.

ఈ సమాఖ్య నేరుగా ధరలను నిర్ణయించదు -- కానీ, వాటిని పరోక్షంగా ప్ర భావితం చేస్తుంది. సరఫరా తగ్గితే, డిమాండ్ పెరిగి తదనుగుణంగా ధరలు పెరుగుతాయన్న ది ఆర్థికసూత్రం. దీనిని ఆధారంగా చేసుకున్న ఒపెక్, ఎప్పటికప్పుడు సభ్యదేశాల చమురు ఉత్పత్తిని కోటాల ద్వారా కట్టడి చేస్తూ, ధరలను తనకు అనుకూలంగా ఉండేటట్లు ప్రభావితం చేస్తున్నది. అయితే, దాదాపుగా చమురు అమ్మకాల పైనే ఆధారపడిన ఒపెక్ దేశాలు, తమ ఆదాయం పెంపు కోసం తరచూ కోటాలను ఉల్లంఘిస్తున్నాయి. ఈ కారణంగా, ప్రస్తుతం ఒపెక్ ఒక కఠిన కార్టెల్ కంటే, అంతర్జాతీయ రాజకీయాలను ఎంతో కొంత ప్రభావితం చేయగల వేదికగా రూపుదిద్దుకుంటున్నది. అయినప్పటికీ, చమురు ధరలపై ఇంకా చెప్పుకోదగ్గ ప్రభావాన్ని చూపుతూనే ఉన్నది. తన చమురు నిల్వలు, ఉత్పత్తి–ఎగుమతుల సామర్థ్యం, ఆర్థికపటుత్వం వల్ల సౌదీ అరేబియా ఒపెక్‌లో పెద్దన్న పాత్ర పోషిస్తున్నది. ఆ దేశం ఉత్పత్తి నియంత్రణకు, చమురు ధరల స్థిరీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నది. అదే సమయంలో యూఏఈ తన ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని తహతహలాడుతున్నది. తద్వారా అంతర్జాతీయ చమురు మార్కెట్లలో తన వాటాను పెంచుకొని, ఆర్థిక ఫలితాలను సత్వరమే అందుకోవాలని ఆకాంక్ష. ప్రస్తుతం ఉన్న రోజువారీగా సుమారు 34 లక్షల బ్యారెళ్ల ఉత్పత్తిని 50 లక్షల బ్యారెళ్లకు పెంచుకోవాలని యూఏఈ సంకల్పం. ఇందులో ఒకరిది దూరదృష్టి అయితే, మరొకరిది తక్షణావసరం. భారత్ వంటి చమురు దిగుమతి ఆధారిత ఆర్థిక వ్యవస్థపై ఈ పరిణామం నిర్ణయాత్మకమైన ప్రభావం చూపుతుంది. యూఏఈ కోటా పరిమితుల నుంచి బయటకు రావటం వల్ల దాని చమురు సరఫరా పెరిగితే, అది ధరలపై రెండు రకాలుగా సానుకూల ప్రభావం చూపుతుంది. ఒకవైపు, మొత్తం చమురు ఉత్పత్తి పెరగటం వల్ల, సహజంగానే ధరలు తగ్గుతాయి. మరోవైపు, యూఏఈ వంటి ప్రధాన ఎగుమతిదారు ఉత్పత్తి నియంత్రణ నుంచి వెలువడడం వల్ల ఒపెక్ సమన్వయ సామర్థ్యం బలహీన పడుతుంది -- దీంతో ధరలపై ఒపెక్ ప్రభావం తగ్గి, అవి మార్కెట్ స్థితిగతులను బట్టి ప్రయాణించే అవకాశం ఉన్నది. అయితే మొత్తం ఒపెక్ ఉత్పత్తిలో యూఏఈ వాటా సుమారు 810 శాతం మాత్రమే ఉండటంతో, చమురు ధరలపై ఈ ప్రభావం పరిమితంగానే ఉంటుంది. భారత్ తన ముడిచమురు అవసరాల్లో సుమారు 8587 శాతం దిగుమతులపై ఆధారపడుతున్నది. ఇటీవలి కాలంలో చమురు దిగుమతి వ్యయం సాలీనా సుమారు ₹120150 బిలియన్ల పరిధిలో ఉంటుంది. అంతర్జాతీయంగా బ్యారెల్ ధరలో ప్రతి ₹10 మార్పు, భారత దిగుమతి వ్యయాన్ని సుమారు ₹1215 బిలియన్ల వరకు ప్రభావితం చేస్తుంది. ఈ మార్పు కేవలం దిగుమతి బిల్లుకే పరిమితం కాకుండా, మారకద్రవ్య లోటు, ద్రవ్యోల్బణం, రూపాయి మారకం విలువ వంటి ముఖ్య ఆర్థిక సూచీలపై ప్రభావం చూపుతుంది. యూఏఈతో ఉన్న భౌగోళిక సామీప్యత ఈ ప్రయోజనాన్ని మరింత సులభతరం చేస్తుంది.

# పూలే విగ్రహంపై దాడి అమానుషం

**ఎస్ఎస్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్**
**తెల్లాపూర్ ఘటనపై తీవ్ర ఆగ్రహం.**
**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి**




**అగ్ని ధార న్యూస్ ,(వెంకటాపురం):**

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కొందరు దుండగులు అగౌరవపరచడంపై సమతా సైనిక దళం ( ఎస్ ఎస్ డి) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా స్పందించారు. సామాజిక విప్లవ యోధుడు, బహుజన ఆత్మగౌరవ ప్రతీక అయిన పూలే విగ్రహాన్ని కాలితో తన్ని, మూక దాడికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు. పట్టపగలే, పోలీసుల సమక్షంలోనే ఈ దారుణం జరగడం వెనుక ఏదైనా కుట్ర దాగి ఉందేమోనని నగేష్ అనుమానం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, దళిత, బహుజన ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు శక్తులు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఘటన జరిగిన సమయంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై తక్షణమే విచారణ జరిపి, వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మహనీయుల విగ్రహాలపై దాడులు చేయడం అంటే సమాజంలోని అణగారిన వర్గాల అస్తిత్వంపై దాడి చేయడమేనని, ఇలాంటి అరాచక శక్తులను అణచివేయడంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై జాతీయ భద్రతా చట్టం ( ఎన్.ఎస్.ఎ) లేదా పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠినంగా చేసి, అదే స్థలంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, మరింత ఘనంగా మహాత్మా పూలే విగ్రహాన్ని పునరుద్ధరించాలి. ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి నిందితులను అరెస్ట్ చేయకపోతే, బహుజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఊరూరా బౌద్ధం.. ప్రగతికి మార్గం!

**తిమ్మాపూర్‌లో ఘనంగా ధమ్మ ప్రవచనం**
**మూఢనమ్మకాలపై చైతన్యం.. కరుణ, మైత్రికి పిలుపు.**



**అగ్ని ధార న్యూస్, (తిమ్మాపూర్):**

అజ్ఞానపు చీకట్లను తొలగించి, విజ్ఞానపు వెలుగులు నింపేందుకు బౌద్ధ ధమ్మమే శరణ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. 'ఊరు ఊరున బౌద్ధం – ధమ్మ కార్యక్రమం'లో భాగంగా జగిత్యాల జిల్లా తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి ప్రత్యేక ధమ్మ ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భిక్షువులు, బౌద్ధ ధమ్మ అనుయాయుల సమక్షంలో కరుణ, మైత్రి, శీలంపై ప్రజలకు అవగాహన కల్పించారు.?మానవత్వమే పరమార్థం

?ఈ కార్యక్రమంలో భారత బౌద్ధ మహాసభ (బీఎస్ఐ) జిల్లా అధ్యక్షులు కాయితి శంకర్ మాట్లాడుతూ, నేటి సమాజంలో కలుషితమవుతున్న మానవ సంబంధాలను తిరిగి గాడిలో పెట్టే శక్తి బుద్ధుడి బోధనలకే ఉందన్నారు. కరుణ, మైత్రిని అలవర్చుకోవడం ద్వారానే శాంతియుత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కేవలం భక్తితో సరిపెట్టకుండా, బుద్ధుడు చూపిన శీలాన్ని (నియమాలను) నిత్య జీవితంలో పాటించాలని కోరారు.?మూఢనమ్మకాల సంకెళ్లు తెంచుకోవాలి సమాజాన్ని పట్టిపీడిస్తున్న మూఢనమ్మకాలపై ఎస్ఎస్ డి అధ్యక్షులు దాస్ విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. శాస్త్రీయ దృక్పథం లేకపోవడం వల్లే సామాన్యులు మోసపోతున్నారని, అశాస్త్రీయ ఆచారాలను వీడి విచక్షణతో ఆలోచించాలని హితవు పలికారు. అంబేద్కరిజం, బౌద్ధం ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలని, ఆ మార్గంలో నడవడమే అట్టడుగు వర్గాల విముక్తికి మార్గమని వివరించారు.

సామాజిక ఐక్యతకు పిలుపు: బి ఎస్ ఐ పట్టణ అధ్యక్షులు ఉజ్వల్ కుమార్ మాట్లాడుతూ, సంఘటితంగా ఉండటం ద్వారానే ఏదైనా సాధించగలమని, బౌద్ధ సంఘం ఆ ఐక్యతను నేర్పుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధమ్మ వందనం సమర్పించారు.?ఈ కార్యక్రమంలో స్థానిక బౌద్ధ ఉపాసకులు, మహిళలు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై ఆగ్రహం..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

దాన్యం కొనుగోళ్ల జాప్యం పై బీఆర్ ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కమాన్ పూర్ మండల కేంద్రంతోపాటు సిద్ది పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని బుర్రకాయలపల్లి లో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను టిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లోని రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షులు తాటికొండ శంకర్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు నత్తనడకన సాగుతున్నాయని, ధాన్యం తూకం 40 ఒక కిలోలు పెట్టాల్సి ఉండగా 42 కిలోలు పెడుతున్నారని ఆరోపించారు. మండే ఎండల్లో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెబుతున్నది ఒక్కటీ ఆచరణలో అమలావుతున్నది మరొక్కటి అన్న చందంగా మారిందన్నారు. రైతులు ప్రభుత్వం వివరిస్తున్న తీరును గమనిస్తున్నారని రాబోయే కాలంలో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి త్వరితగతిన వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేలా చర్యలు చేపట్టాలని, 41 కిలోల తూకం మాత్రమే వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్గౌడ్, మాజీ జడ్పిటీసి మేకల సంపత్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, నాయకులు జాబు సతీష్, కుందారపు సత్యనారాయణ, పెండ్లి నారాయణ, పంతకని రవి, రాచకొండ రవి, కమ్మగోని భాస్కర్, తోట రాజకుమార్, ఎలాబోయిన రామ్మూర్తిలతో పాటి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రజలు చల్లశీగా ఉండాలి



**21, వేల రూపాయలతో దేవాలయ అభివృద్ధికి సహాయం**
**విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కరరావు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలం,ఎల్లికల్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది,ఐఈ సందర్భంగా గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు 21 వేల రూపాయల వ్యయంతో ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ,అమ్మవారి ఆశీస్సులతో జూపల్లి భాస్కర్ రావు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలుపుతూ,వారికి ఎల్లవేళలా తోడుగా ఉండాలని పేర్కొన్నారు, ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అంటే కేవలం మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు, ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక విలువలను కూడా పరిరక్షించడం అవసరం,ఆ దిశగా నా సహకారం నిరంతరం కొనసాగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ యాదవ్ , మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్ , సాయికుమార్, పాటు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బీజేపీ గెలుపు సంబరాలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భారీ విజయం సాధించిన సందర్భంగా మండల ఉపాధ్యక్షులు చౌదరి శీను మరియు మండల కోశాధికారి సురేష్ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. ?ఈ వేడుకల్లో భాగంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. జై భారత్, జై బీజేపీ నినాదాలతో మండల కేంద్రం మారుమోగింది.

**?ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు చౌదరి శీను మాట్లాడుతూ:**

"ఈ విజయం ప్రజల నమ్మకానికి నిదర్శనం. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు బీజేపీకి పట్టం కట్టారు. కార్యకర్తల కష్టం, ప్రజల ఆశీర్వాదం వల్లే ఈ ఘన విజయం సాధ్యమైంది," అని పేర్కొన్నారు.

**?మండల కోశాధికారి సురేష్ మాట్లాడుతూ:**

"రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం. ఈ విజయం మాపై మరింత బాధ్యతను పెంచింది," అని తెలిపారు.

?ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**

మూడు రాష్ట్రాలలో బీజేపీ విజయదుంబిబి మోగించడంతో మంగళవారం మండలంలోని గాధిర్యాల గ్రామంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బాణ సంచాలు కాల్చి సంబరాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందజేసి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని ప్రపంచ దేశాలు సైతం భారతదేశా అభివృద్ధితో పాటు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని గౌరవిస్తున్నారనిఅన్నారు. కార్యక్రమంలో ముచ్చర్ల సురేష్ గుప్తా, చౌదరి శ్రీనివాస్, సాయిలు మల్లప్ప, అంజి శివ తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో పారిశుద్ధ్య పరిశుభ్రతకు ప్రత్యేకంగా కృషి చేస్తా..



**కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్..**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ సహకారంతో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు స్థానిక కౌన్సిలర్ నాజియా మక్బూల్ పేర్కొన్నారు.మంగళవారం కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డులో కౌన్సిలర్ నాజియా మక్బూల్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందితో మురికి కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీలోని 18వ వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలైన పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంట కాలనీవాసులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఏసీబీ కి పట్టు బడ్డ వెల్జాల్ కార్యదర్శి శరత్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. గ్రామంలోని ఓ ప్లాటు పేరు మార్పిడి విషయంలో గ్రామానికి చెందిన గౌస్ అనే వ్యక్తి దగ్గర 30 వేల రూపాయలను డిమాండ్ చేశాడు అట్టి విషయాన్ని రంగారెడ్డి ఏసీబీ అధికారులకు గౌస్ అనే వ్యక్తి ఆశ్రయించడంతో 30 వేలకు బదులు 20వేల రూపాయలు కార్యదర్శి శరత్ కుమార్ తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అనంతరం ఏసీబీ అధికారి డిఎస్పి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా సరే లంచం అడిగినట్లయితే మాకు నేరుగా సంప్రదించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

బుధవారం 6 మే 2026
అగ్నిధార
http://www.agnidharanews.com

# శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రజలు చల్లశీగా ఉండాలి





**1,00,000 లక్ష రూపాయలతో దేవాలయ అభివృద్ధికి సహాయం**

**విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న సుశీకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలం,ఎల్లికల్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది,

ఈ సందర్భంగా గత పర్యటనలో ఇచ్చిన హామీని మేరకు 1,00,000 లక్ష రూపాయల వ్యయంతో దేవాలయానికి అవసరమైన పెయింటింగ్ పనులు పూర్తి చేసి ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించిన సుంకిరెడ్డి కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ,అమ్మవారి ఆశీస్సులతో సుంకిరెడ్డి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నా మని తెలుపుతూ,వారికి ఎల్లవేళలా తోడుగా ఉండాలని పేర్కొన్నారు, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అంటే కేవలం మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు, ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక విలువలను కూడా పరిరక్షించడం అవసరం,ఆ దిశగా నా సహకారం నిరంతరం కొనసాగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాలస్వామి గౌడ్,మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ రామేశ్వరయ్య, స్థానిక నాయకులు కళ్ళు భాస్కర్ రెడ్డి, పాలది శివ కృష్ణ,పాలది పర్షరాములు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాబు సతీష్ కు ఘన సన్మానం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

ఉప సర్పంచుల ఫోరం పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు జాబు సతీష్ పటేల్ ను ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాములు నాయక్ నియమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కమాన్ పూర్ మండల కేంద్రంలో "బీఆర్ఎస్" మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శాలువా కప్పి ఘనంగా ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. సన్మానించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, మాజీ వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ సర్పంచ్ కొండా వెంకటేష్, నాయకులు కుందారపు సత్యనారాయణ, పెండ్లి నారాయణ, పల్లె నారాయణ, పంతకాని రవి, రాచకొండ రవి, కమ్మగోని భాస్కర్, తోట రాజ్ కుమార్, ఎలబోయిన రామ్మూర్తి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మే 6న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు నగర పాలక సంస్థ కార్యాలయంలో దరఖాస్తుదారుల ధృవీకరణ పత్రాల పరిశీలనతో పాటు ఇంటర్వ్యూలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కాపీతో పాటు కులం, ఆదాయం ధృవపత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

## ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలి..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

కమాన్ పూర్ మండలంలోని ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలి అని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి మండల గణాంక అధికారి వడ్డేపల్లి సంతోష్ కోరారు. ఈనెల 10వ తేదీ లోపల ప్రతి ఒక్కరూ తమ తమ స్వీయ గణన తమ మొబైల్ ద్వారా కానీ లాప్టాప్ ద్వారా గాని చేసుకోవాలని కోరారు. ఒవ.ఒవఅంబం.స్త్రశీజ.అఅ వెబ్సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవాలి అని అని కోరారు. ఈనెల 10వ తేదీ లోపల స్వయంగా స్వీయ గణన చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 11వ తేదీ నుండి గణాంకం చేసేవారు ఇంటింటికి తిరిగి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. స్వీయ గణన చేసుకున్న వారు వారికి ఒక నంబర్ కేటాయించడం జరుగుతుందని ఆ యొక్క నంబర్ను గణాంక ల కొరకు వచ్చే అధికారులకు చెప్పాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**మిషన్ భగీరథలో అంతరాయం కలిగితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు.**

**త్రాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, మే 05:**



వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు మంగళవారం కలెక్టరేట్‌లో తాగునీటి సరఫరా, వేసవి యాక్షన్ ప్లాన్‌పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాలో ఎక్కడైనా అంతరాయం కలిగితే వెంటనే స్థానిక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు నీటి కొరతతో ఒత్తిడికి గురికాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త గృహ కనెక్షన్లను గ్రామ పంచాయతీ నిధుల ద్వారా వేగంగా మంజూరు చేయాలని తెలిపారు. పైప్‌లైన్ లీకేజీలను వెంటనే మరమ్మతు చేసి నీటి వృథా నివారించాలన్నారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల చిన్నపాటి మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

ఇందిరమ్మ హౌసింగ్ పథకం పురోగతిని వేగవంతం చేయాలని, లబ్ధిదారులందరిని సంప్రదించి గృహ నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలని తెలిపారు. నిర్మాణ పురోగతిని బట్టి బిల్లులు చెల్లించడంతో పాటు అవసరమైన నమోదు వివరాలను సమయానుసారం నమోదు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణ చంద్రర్, ఇంట్రా ఈఈ శ్రీనివాస్, పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండలంలోని పోచమ్మ గడ్డ తండా నెహ్రూ లాల్ ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఈ విషయం బీఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ సిద్ధగో ని రమేష్ గౌడ్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి 3000 వేల రూపాయలు మృతుడి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు సిద్ధగోని రమేష్ గౌడ్ .మైపాల్ నాయక్ కలకొండ మొగులయ్య. గోపాలమిత్ర. విమల్. రవి. శ్రీను. రవీందర్. చందర్. లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి



**వాహన దారులకు హెల్మెట్ల పంపిణీ చేసిన సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామ సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి సమకూర్చిన 100 హెల్మెట్లను వాహనదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కల్వకుర్తి డిఎస్పి సైరెడ్డి వెంకట్ రెడ్డి,కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డిలు పాల్గొన్నారు. డీఎస్పీ సైరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రయాణ సమయంలో ప్రమాదాల నుంచి బయటపడేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు అవగహన కల్పించారు.ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామస్తులకు హెల్మెట్లను పంపిణీ చేయడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయని పవన్ కుమార్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ భాస్కర్,వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని జూకల్ రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఉద్యాన పంటలు సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలను పొందుతారని ఉద్యాన శాఖ అధికారి కే మౌనిక రెడ్డి తెలియజేశారు. ఆయిల్ పామ్ పంటపై సాంకేతిక సమాచారాన్ని కె.వికె శాస్త్రవేత్త శైలజ రైతులకు సూక్ష్మంగా వివరించారు, అదేవిధంగా బిందు సేద్యం ప్రయోజనాలు క్షేత్రస్థాయి ప్రదర్శన చేస్తూ రైతులకు వివరించారు. పంట మార్పిడి లో భాగంగా ఉద్యాన పంటలు సాగు చేస్తూ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల ప్రణాళికలను ఉద్యాన మరియు వ్యవసాయ అధికారుల ద్వారా తెలుసుకోగలరని ఏడిఏ నారాయణఖేడ్ డివిజన్ నూతన్ కుమార్ తెలియజేశారు . పట్టు పరిశ్రమ శాఖకు సంబంధించిన రాయితీ వివరాలను పట్టు పరిశ్రమ అధికారి శ్రీనివాసరావు సూక్ష్మంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులు, కూరగాయలు సాగు చేస్తున్న రైతులు, విటల్, శ్రీకాంత్ రెడ్డి , నారాయణఖేడ్ నియోజకవర్గ ఏ ఈ ఓ లు, డ్రిప్ ప్రతినిధులు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె.శ్రీధర్.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, మే -05:**

పెద్దపల్లి ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 2 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (పీడియాట్రీషియన్ ,3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎం.బి.బి.ఎస్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని,సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు వేతనం,సివిల్ అసిస్టెంట్ సర్జన్ కి వేతనం రూపాయలు 52,351 ఉంటుందని ,ఇతర వివరాలకు 9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**



మూడు రాష్ట్రాలలో బీజేపీ విజయదుంబిబి మోగించడంతో మంగళవారం మండలంలోని గాధిర్యాల గ్రామంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బాణ సంచాలు కాల్చి సంబరాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందజేసి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని ప్రపంచ దేశాలు సైతం భారతదేశా అభివృద్ధితో పాటు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని గౌరవిస్తున్నారనిఅన్నారు. కార్యక్రమంలో ముచ్చర్ల సురేష్ గుప్తా, చౌదరి శ్రీనివాస్, సాయిలు మల్లప్ప, అంజి శివ తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

## పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు
## ప్రమాదకర కరెంటు పోల్స్ తొలగింపుపై దృష్టి

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

ఎన్టీపీసీ పరిధిలో జరుగుతున్న సర్వీస్ రోడ్డును రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పరిశీలించారు. రోడ్డుపై జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షిస్తూ, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.రోడ్డుకు మధ్యలో ఉండి ప్రయాణికులు, వాహనదారులకు ప్రమాదంగా మారుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే పక్కకు మార్చాలని ఆయన సూచించారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రహదారి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రవాణా సౌకర్యాలు మెరుగుపరచడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.ఈ పరిశీలనలో స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




# జిల్లా ర్యాంకర్లకు సన్మానం

**విద్యార్థులు చదువుల్లో రాణించాలి.**
**ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**

ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా వెలువడిన 2026 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లా స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి 1వ ర్యాంక్ సాధించిన నోబెల్ హై స్కూల్ విద్యార్థులు కె. తేజస్విని (589), డి. వైష్ణవి (583)లను ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు శాలువాలు, పూల గుచ్ఛాలు అందజేసి అభినందించారు. విద్యార్థులు సాధించిన ఈ ఘనత వారి కృషి, పట్టుదల, సమయపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి చదువుల్లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

పాఠశాల కరస్పాండెంట్ డా. ఈ. మోహన్ రాజా, ప్రిన్సిపల్ ప్రణీత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అందించిన నాణ్యమైన బోధన, క్రమశిక్షణ, నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఎమ్మెల్యే కొనియాడారు.

ఈ సందర్భంగా కరస్పాండెంట్ డా. ఈ. మోహన్ రాజా మాట్లాడుతూ, "విద్యార్థుల విజయమే మా లక్ష్యం. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేలా మరింత శ్రమిస్తాము" అని




అన్నారు. ప్రిన్సిపల్ ప్రణీత విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, తల్లిదండ్రుల సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

విద్యార్థులు తమకు లభించిన గౌరవానికి ఎమ్మెల్యే కి పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ పశువుల రవాణా గ్యాంగ్ అరెస్ట్

## "రూ.20 లక్షల విలువైన 89 గోవులు స్వాధీనం

**హసన్ పర్తి :** అక్రమంగా పశువులను రవాణా చేస్తూ భారీగా డబ్బులు సంపాదిస్తున్న గ్యాంగ్‌ను కాకతీయ యూనివర్సిటీ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ ఘటనలో రూ.20 లక్షల విలువ గల 89 గోవులను స్వాధీనం చేసుకొని, వాటిని సంరక్షణ కోసం ధర్మసాగర్ గోశాలకు తరలించారు. కేసుతో సంబంధం ఉన్న నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా, ఒకరు పరారీలో ఉన్నారు.పోలీసుల వివరాల ప్రకారం, నిందితులు గత కొంతకాలంగా పశువులను అక్రమంగా రవాణా చేస్తూ వ్యాపారం సాగిస్తున్నారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకునిభారీగా పశువులను చింతూరు ప్రాంతం నుండి కొనుగోలు చేసి జహీరాబాద్ మార్కెట్‌లో అమ్మేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ క్రమంలో మే 2న చింతూరు పశువుల సంతలో సుమారు రూ.11 లక్షల విలువైన 2 ఆవులు, 87 ఎద్దులను కొనుగోలు చేసి, కంటైనర్‌లో ఎక్కించారు.పోలీసులకు చిక్కకుండా బయలుదేరారు.అనుమానంతో కొందరు వ్యక్తులు కంటైనర్‌ను వెంబడించారు. వారిని తప్పించుకునే క్రమంలో నిందితులు వారిని గాయపరిచి వారి యొక్క వాహనాన్ని దోపిడి చేసి పశువులతో పాటు అక్కడి నుండి పరారయ్యారు.ఈ ఘటనపై బాధితుడు బానవత్ నాగ ఇచ్చిన




ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, వేగవంతంగా దర్యాప్తు చేపట్టారు. కేవలం కొన్ని గంటల్లోనే గిర్నిబావి ప్రాంతంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 89 గోవులు, ఇన్నోవా కారు, బ్రెజ్జా కారు,పశువుల రవాణా కోసం ఉపయోగించిన కంటైనర్ లారీని స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయిన నిందితులు హైదరాబాద్, సంగారెడ్డి ప్రాంతాలకు చెందినవారని పోలీసులు తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు కొనసాగుతోంది.ఈ కేసును వేగంగా ఛేదించిన హనుమకొండ ఎసిపి నరసింహరావు,కె యు సిఐ రవికుమార్, యస్ ఐ లు, సిబ్బందిని సెంట్రల్ జోన్ డి సి పి దార కవిత ప్రత్యేకంగా అభినందించారు.

# అస్తమాను నిర్లక్ష్యం చేయొద్దు

**కరీంనగర్ :** అస్తమాను నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురికావద్దని మెడికవర్ పల్మనాలజిస్టు డాక్టర్ రవీంద్రచారి అన్నారు. వరల్డ్ అస్తమా డే సందర్భంగా మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూ... దగ్గు, ఆయాసం, అలర్జీ మాత్రమే ఆస్తమా లక్షణాలన్నారు. అస్తమా అంటువ్యాధి కాదని, దుమ్ము, చల్లగాలి ద్వారా మాత్రమే ఊపిరితిత్తులు రియాక్షన్ అవుతాయని వెల్లడించారు. అస్తమా వచ్చిన వారు జీవితాంతం మందులు వాడాల్సిన పనిలేదని, అస్తమాను త్వరగా గుర్తిస్తే నయం చేయడం సులువు అవుతుందని తెలిపారు. అస్తమాకు ఇన్‌హేలర్తో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్‌లు లేకుండా మంచి ఫలితాలు ఉంటాయని, ఇన్‌హేలర్‌పై ఉండే అపోహలు నమ్మవద్దని చెప్పారు. అస్తమాను తగ్గించుకునేందుకు ట్యాబ్లెట్ల కంటే ఇన్‌హేలర్‌ను వాడడం



మంచిదన్నారు. అస్తమా మందులు జీవితాంతం వాడాల్సిన పనిలేదని, ఆ వ్యాధిపై భయం వీడాల్సిన అవసరం ఉందన్నారు. దుమ్ము చల్లగాలికి దూరం గా ఉండడం... పడని వస్తువులు తినకుండా ఉండడంతో ఆస్తమాను దరిచేరకుండా చేయవచ్చని పేర్కొన్నారు. వ్యాక్సినేషన్తో అస్తమాను పూర్తిగా దూరం చేయవచ్చని అన్నారు. అస్తమా దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమస్య వచ్చాక ఇబ్బంది పడేకంటే రాకుండా కాపాడుకోవడం ఉత్తమమని వెల్లడించారు. మెడికవర్ సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, జనరల్ ఫిజిషియన్‌లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ లోకేష్, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెగా జాబ్ మేళా

**సుమారు 68 సంస్థలలో 3439 ఉద్యోగ అవకాశాలు లభ్యం.**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, మే-05:**

పెద్దపల్లి జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం, సంయుక్తంగా మే 6న పెద్దపల్లి పట్టణంలోని వెంకట పద్మావతి కన్వెన్షన్ హాల్, ఎదురుగా, పెద్దపల్లిలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్‌లో సుమారు 20 లోకల్ సంస్థలు మరియు 48 నాన్ లోకల్ సంస్థలు మొత్తం 68 సంస్థలు పాల్గొంటుండగా, సుమారు 3439 ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. జీతం 18,000/- నుండి మొదలై 80,000/- వరకు ఉంటుందని తెలిపారు. టెలికాం కమ్యూనికేషన్, కస్టమర్ సపోర్ట్ , సేల్స్ మార్కెటింగ్, డిజిటల్ సర్వీసెస్, ఫీల్డ్ అసోసియేట్ వంటి వివిధ రంగాల్లో ఈ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. జిల్లాలోని యువతను పెద్ద సంఖ్యలో అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. టాస్క్ డీట్ ద్వారా ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల ద్వారా యువత ఈ తరహా జాబ్ డ్రైవ్ ద్వారా ఉద్యోగాలు సాధించి మంచి స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ సీ ఇంటర్, ఐటిఐ డిప్లొమా, డిగ్రీ, ఫార్మసీ, ఇంజినీరింగ్, ఎంబీఏ తదితర అర్హత కలిగిన అభ్యర్థులు పాల్గొనవచ్చని తెలిపారు. యువత ఈ మెగా జాబ్ డ్రైవ్‌ను ఒక మంచి అవకాశంగా తీసుకొని పెద్ద సంఖ్యలో హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లతో పాటు ఆధార్, పోర్టల్‌లో నమోదు చేసుకుని హాజరు కావాలని తెలిపారు. జిల్లా యువత ఉపాధి పొందడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, జిల్లా సమగ్ర అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ మేరకు జిల్లా పరిధిలో యువతందరూ భారీగా పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు

# జాతర బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి



**వీరాంజనేయ స్వామి జాతర మహోత్సవాల వాల్ పోస్టర్ విడుదల**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మండలంలోని గాదిరాల గ్రామంలో ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే శ్రీ వీరాంజనేయ స్వామిజాతర బ్రహ్మోత్సవాను విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి తెలిపారు. మంగళవారం నాడు గాదిరాల గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తుల ఆధ్వర్యంలో జాతర బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే జాతర మహోత్సవాలు ఈసారి ఎప్పటిలా అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని గ్రామంలో జరిగే జాతర మహోత్సవాలను గ్రామస్తులు, మండల వాసులు విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**: అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

మహిళలు తాము ఎంచుకున్న రంగంలో ఎదగాలంటే ఆ రంగంలో జరుగుతున్న మార్పులను నిరంతరం గమనిస్తూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ సూచించారు.

మెప్మా, ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో జమ్మికుంటలో నిర్వహించిన టైలరింగ్ శిక్షణను పూర్తి చేసిన 50 మంది స్వశక్తి మహిళలకు మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, టైలరింగ్ వృత్తిలో ఉన్న మహిళలను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు యూనిఫామ్ కుట్టే ఆర్డర్లలో ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన స్వశక్తి మహిళలకు వృత్తి నైపుణ్యాభివృద్ధికి మెప్మా ద్వారా ఉచిత సహకారం అందిస్తామని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి, మెప్మా టీఎంసీ మౌనిక, సీఓలు, ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ కోఆర్డినేటర్ శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన టీఈపీఏ వ్యవస్థాపకుడు దార మధు

**అగ్నిధార న్యూస్,(ఎర్రుపాలెం):**

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ఇనగాలి గ్రామానికి చెందిన టీఈపీఏ సభ్యుడు పొట్టపింజర చిట్టిబాబు సతీమణి ఇటీవల మృతి చెందడంతో, తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ (టీఈపీఏ) వ్యవస్థాపకుడు దార మధు మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యం చెప్పారు. ఇలాంటి క్లిష్ట సమయంలో సంఘం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఈపీఏ సభ్యులు చప్పిడి అనూష వెంకట్రావు, తంగిరాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# 'తండ్రి లాంటి వ్యక్తిని కోల్పోయా' మోహన్ బాబు ఎమోషనల్




టాలీవుడ్ నటుడు, హీరో మోహన్ బాబు ప్రస్తుతం నాని హీరోగా వస్తోన్న ది ప్యారడైజ్ మూవీలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో విలన్ పాత్రలో అభిమానులను మెప్పించనున్నారు. ఇటీవలే మోహన్ బాబు క్యారెక్టర్ సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఇందులో మోహన్ బాబు లుక్ అదిరిపోయింది. దాదాపు 32 ఏళ్ల తర్వాత విలన్ పాత్రలో కనిపించనుండడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమా ఆగస్టు 21 ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా సంగతి పక్కనపెడితే మోహన్ బాబు డైరెక్టర్స్ డే 2026 ఈవెంట్‌కు హాజరయ్యారు. దివంగత దర్శకుడు దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ బాబు ఆసక్తికర కామెంట్స్ చేశారు. దాసరి నారాయణరావును తలచుకుని ఎమోషనలయ్యారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన బర్త్ డేను మనం సెలబ్రేట్ చేసుకున్నప్పటికీ.. చాలా బాధకరమైన రోజేనని అన్నారు. తండ్రి లాంటి వ్యక్తిని నేను కోల్పోయాననే బాధ నాకు జీవితమంతా ఉంటుందని తెలిపారు. ఎక్కడో ఉన్న నన్ను ఇండస్ట్రీకి తీసుకువచ్చి మోహన్‌బాబుగా ఈ స్థాయికి తీసుకొచ్చారని భావోద్వేగానికి గురయ్యారు. ఈ జనరేషన్ వాళ్లకు చాలామందికి డైరెక్టర్ అనే పదానికి అర్థం తెలియదు.. దర్శకుడు అనే పదానికి సరైన అర్థం చెప్పిన ఏకైక వ్యక్తి దాసరి నారాయణరావుగారే అన్నారు.

# క్రిస్టోఫర్ నోలన్ 'ద ఒడిసీ' తెలుగు ట్రైలర్



క్రిస్టోఫర్ నోలన్ పేరు చెబితే మూవీ లవర్స్ ఎగ్జైట్ అయిపోతారు. ఎందుకంటే ఈ దర్శకుడు తీసే సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఒక పట్టానా అర్థం కావనే కామెంట్స్ వినిపిస్తాయి గానీ సూపర్ హిట్ అవడంతో పాటు వేల కోట్ల కలెక్షన్స్ గ్యారంటీ. ఈయన చేసిన లేటెస్ట్ మూవీ 'ద ఒడిస్సీ'. జూలై 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా తెలుగు ట్రైలర్ కొత్తది రిలీజ్ చేశారు. ఇది విజువల్ వండర్‌లా ఉంటూ మూవీపై హైప్ పెంచుతోంది. ఒడియన్ అనే రాజు జీవితం ఆధారంగా ఈ సినిమా తీశారు. ఇందులో ఒడియన్ పాత్రలో మ్యాట్ డామన్, పెనెలోపీగా అన్నా హాత్వే, టెలిమాకస్‌గా టామ్ హోలండ్ కనిపించనున్నారు. రాబర్ట్ ప్యాటిన్‌సన్, ఛార్లైజ్ థెరోన్ కూడా కీలక పాత్రలు చేశారు. ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లోనూ ఈ మూవీని డబ్బింగ్ చేసి రిలీజ్ చేయబోతున్నారు. పూర్తిగా ఐమ్యాక్స్ కెమెరాలతో మొత్తం షూటింగ్ పూర్తి చేయడం విశేషం. ట్రైలర్ బట్టి చూస్తే ఒడియన్ అనే రాజు, ఓ యుద్ధంలో పాల్గొనేందుకు తన రాజ్యాన్ని, భార్య కొడుకుని వదిలి మరో చోటకు వెళ్తాడు. యుద్ధం గెలిచి తిరిగొస్తుంటే సముద్రంలో ఇతడి సైన్యం ప్రయాణిస్తున్న ఓడ ప్రమాదానికి గురవుతుంది. కానీ ఒడియన్ రాజు ప్రాణాలు దక్కించుకుంటాడు. తర్వాత ఏమైంది? భార్య-కొడుకుని కలిశాడా అనేది మిగతా స్టోరీ. ప్రాచీన కవి హోమర్ రాసిన 'ద ఒడిస్సీ' పుస్తకం ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించారు.



# 'జన నాయగన్'కి శాపమే వరమైంది.. కనక వర్షం గ్యారెంటీ!

ఏది జరిగినా  మన మంచికే అనుకునే మనసు ఉంటే...ప్రతి కష్టం ఒక పాఠం అవుతుంది... ప్రతి ఓటమి ఒక అవకాశంగా మారుతుంది. ఇప్పుడు దళపతి విజయ్ విషయంలో ఇదే జరిగింది. ఎన్నికల ముందు ఆయనకు వరుస ఇబ్బందులు ఎదురయ్యాయి. భార్య సంగీతతో విడాకులు వివాదం.. మరోవైపు ప్రచారంలో తొక్కిసలాటలు, ఇంకోవైపు తన చివరి చిత్రం విడుదల వాయిదా పడడం.. ఇవన్నీ తట్టుకొని అలుపెరగకుండా ప్రచారం చేసి.. చివరకు రాజకీయ ప్రభంజనం సృష్టించాడు. తమిళనాడు రాష్ట్రానికి ఆయన సీఎం అయ్యే అవకాశముంది. ఒకవేళ అదే జరిగితే ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత విడుదలవుతున్న ఏకైక సినిమా 'జన నాయగన్' కాబట్టి.. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురవడం కూడా ఖాయమే.

**ఆలస్యమే ఆమృతం..**

ఆలస్యం అయితే అమృతం కూడా విషం అవుతుందంటారు. నిజమే కానీ 'జన నాయగన్' విషయంలో మాత్రం ఆలస్యమే అమృతం అయ్యేలా ఉంది. ఈ ఏడాది సంక్రాంతికి ఈ సినిమా విడుదల కావాల్సింది. కానీ పలు కారణాలతో వాయిదా పడింది. ఎన్నికల ముందు రిలీజ్ అయితే.. కొంతవరకు పొలిటికల్ కెరీర్‌కి కూడా ప్లస్ అవుతుందని విజయ్ భావించాడు. కానీ అది జరగలేదు. వాయిదా పడడమే కాదు.. అందులోని కొన్ని సన్నివేశాలు కూడా లీకయ్యాయి.  ఓటీటీ బిజినెస్ కూడా చేజారిపోయింది. ఇక జన నాయగన్ రిలీజ్ అవుతుందో లేదో అని చాలా మంది అనుకున్నారు. కానీ నిన్నటి ఫలితాలు అందరి అంచనాలను తలకిందులు చేసింది. 108 స్థానాల్లో టీవీకే పార్టీ గెలిచి.. ప్రభుత్వ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. విజయ్ సీఎం అయిన తర్వాత జననాయగన్ విడుదల అవ్వడం ఖాయం. అప్పుడు ఈ సినిమాకు వచ్చే హైప్, క్రేజ్ వేరే లెవెల్ ఉంటుంది.

# ఎట్టకేలకు శుభవార్త చెప్పిన పటాస్ ప్రవీణ్



తెలుగులో రియాలిటీ షోలతో చాలాజంటలు పాపులారిటీ సంపాదించాయి. అలాంటి వాటిలో ప్రవీణ్-ఫైమా జోడీ ఒకటి. కలిసి స్కిట్స్ చేశారు. యూట్యూబ్ వ్లాగ్స్ కూడా చేశారు. ఒకరిపై ఒకరు ప్రేమ చూపించారు. దీంతో వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారు. త్వరలో పెళ్లి చేసుకుంటారేమో అని అంతా అనుకున్నారు. కానీ ఫైమా తన జీవితంలో ప్రవీణ్ అనే మరో వ్యక్తి ఉన్నాడని అతడే తన ప్రియుడి అని సోషల్ మీడియాలో వెల్లడించింది. ఫైమాతో కలిసి నటించిన ప్రవీణ్ విషయానికొస్తే ఇప్పుడు మరో నటితో నిశ్చితార్థం చేసుకుని షాకిచ్చాడు. పలు ఆల్బమ్ సాంగ్స్‌లో చేసిన వంశిత అనే అమ్మాయితో పటాస్ ప్రవీణ్ ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలని తన సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేశాడు. దీంతో తోటి కమెడియన్స్ కొత్త జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలో పెళ్లి వార్త కూడా చెప్పే అవకాశముంది. ప్రవీణ్ పెళ్లి చేసుకోబోతున్న వంశిత.. బంధువుల అమ్మాయి అని అంటున్నారు. పటాస్ ప్రవీణ్ విషయానికొస్తే చిన్నప్పుడే తల్లిని కోల్పోయాడు. నాలుగేళ్ల క్రితం బ్రెయిన్ ట్యూమర్‌తో తండ్రి కూడా చనిపోయాడు. ఇతడికి ఓ అన్న ఉన్నాడు. ఇప్పుడు పెళ్లి చేసుకోబోతున్నాడు.

# 'టాక్సిక్'లో బోల్డ్ సీన్స్ వివాదం కియారా అద్వానీ క్లారిటీతో పుకార్లకు చెక్



కన్నడ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా 'టాక్సిక్' చుట్టూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న కియారా అద్వానీ పాత్రకు సంబంధించిన బోల్డ్ సన్నివేశాలపై వచ్చిన వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. సినిమాలో తనపై చిత్రీకరించిన కొన్ని హాట్ సీన్స్‌ను తొలగించమని లేదా మార్చాలని కియారా మేకర్స్‌ను కోరిందన్న ప్రచారం విస్తృతంగా జరిగింది. టీజర్‌లో కనిపించిన గ్లామరస్ విజువల్స్ కారణంగా ఈ వార్తలకు మరింత ఊపు వచ్చింది. దీంతో సినిమాలో ఘాటైన సన్నివేశాలు ఎక్కువగా ఉంటాయన్న అంచనాలు ప్రేక్షకుల్లో పెరిగాయి. అయితే ఈ మొత్తం ప్రచారంపై కియారా అద్వానీ స్వయంగా స్పందిస్తూ స్పష్టమైన క్లారిటీ ఇచ్చింది. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించిన ఆమె.. "నేను ఎలాంటి సన్నివేశాల విషయంలోనూ మార్పులు కోరలేదు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమైన పుకార్లే" అని పేర్కొంది. దీంతో ఈ వివాదానికి పూర్తిగా తెరపడినట్లైంది.  ఈ చిత్రం టీజర్ విడుదలైనప్పటి నుంచి కియారా పాత్ర చుట్టూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆమె లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు, సినిమా కథపై కూడా ఆసక్తిని పెంచింది. అయితే అధికారిక సమాచారం లేకుండానే పుట్టుకొచ్చిన ఊహాగానాలు ఒక్కసారిగా వైరల్ కావడం ఈ ఘటన ద్వారా మరోసారి స్పష్టమైంది. ఇక ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ సినిమా ప్రారంభం నుంచే భారీ అంచనాలను సొంతం చేసుకుంది. యష్ -- కియారా కాంబినేషన్ కూడా సినిమాపై మరింత హైప్‌ను తీసుకొచ్చింది. మొదట ఈ చిత్రాన్ని జూన్ 4న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ప్రస్తుతం కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు సమాచారం. అభిమానులు ఈ అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సోషల్ మీడియా యుగంలో ధృవీకరించని వార్తలు ఎంత వేగంగా వ్యాప్తి చెందుతాయో 'టాక్సిక్' వివాదం మరోసారి నిరూపించింది. అధికారిక ప్రకటనలు లేకుండా వచ్చే వార్తలను నమ్మడంలో జాగ్రత్త అవసరమని ఈ సంఘటన సూచిస్తోంది .

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed  at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli  Pin co.505172  State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com